ప్రజాశక్తి

మంగళవారం 10 డిసెంబర్ 2024 | 8 పేజీలు

ఎన్‌టిఆర్ | కృష్ణా






కొసరే ఎక్కువ

2024 నవంబర్ విద్యుత్ బిల్లు

కూరపాటి చంద్రశేఖర్

విజయవాడ, అజిత్ సింగ్‌నగర్


సర్వీసు నెంబర్	:	6425108205786
వాడిన విద్యుత్	:	26 యూనిట్లు
మొత్తం బిల్లు	:	రూ.180
ఫిక్స్‌డ్ ఛార్జీలు	:	రూ.20
కస్టమర్ ఛార్జీలు	:	రూ.25
విద్యుత్ సుంకం	:	రూ.1.56
అసలు ఛార్జీలు	:	రూ.49.40
అదనపు ఛార్జీలు మొత్తం	:	రూ.130.60 (73 శాతం)
సగటున యూనిట్‌కు అసలు, అదనపు ఛార్జీలు కలిపి	:	రూ.6.92
అసలు ఛార్జీలు (యూనిట్)	:	రూ.1.90
అదనపు ఛార్జీలు యూనిట్‌కి	:	రూ.5.02
దీనిలో సర్దుబాటు ఛార్జీలు	:	రూ.3.19



ప్రజాశక్తి-విజయవాడ

వడ్డీ వ్యాపారులు కొంత రుణంగా ఇచ్చి వడ్డీతో ప్రజలను పీల్చి పిప్పి చేస్తారు. వడ్డీని వివిధ రకాలుగా మూడు రూపాయల నుండి పది రూపాయల వరకూ వసూలు చేస్తూ రుణ గ్రహీతల శ్రమను దోచుకుంటారు. చివరికి అప్పు తీసుకున్న వారి నుండి అసలు కన్నా వడ్డీ రూపంలోనే ఎక్కువ వసూలు చేసి తమ జేబులు నింపుకుంటారు. ప్రస్తుతం ప్రభుత్వం వసూలు చేస్తున్న కరెంట్ ఛార్జీలు కూడా ఇలానే ఉన్నాయి. వినియోగించిన విద్యుత్‌కు అసలు

పెరిగిన విద్యుత్ ఛార్జీలు



ఛార్జీలకన్నా కొసరు ఛార్జీలను ఎక్కువగా వసూలు చేస్తోంది. దీంతో విద్యుత్ వినియోగదారులపై మోయలేని భారం పడుతోంది. తాజాగా 2022-23లో వాడిన విద్యుత్‌కు ఇప్పుడు అదనపు ఛార్జీలు వసూలు చేస్తోంది. ఇప్పటికే అదనంగా 2014-19 సంవత్సరాలకు సంబంధించి ట్రూ అప్ ఛార్జీలు, గత నెల బిల్లులపై 40 పైసలు సర్దుబాటు ఛార్జీలను ప్రభుత్వం వసూలు చేస్తోంది. తాజాగా మూడో (మిగతా 2లో)



కూరపాటి మధుబాబు విద్యుత్ బిల్లు

విజయవాడ అజిత్‌సింగ్‌నగర్

సర్వీసు నెంబర్	:	6425108266295
వాడిన విద్యుత్	:	51 యూనిట్లు
మొత్తం బిల్లు	:	రూ.265
అసలు ఛార్జీలు	:	రూ.120 (45 శాతం)
మొత్తంసర్దుబాటు ఛార్జీలు	:	రూ.91.97 (35 శాతం)
ఫిక్స్ ఛార్జీలు	:	రూ.20
కస్టమర్ ఛార్జీలు	:	రూ.30
విద్యుత్ సుంకం	:	రూ.3.06
అదనపు ఛార్జీలన్నీ కలిపి	:	రూ.145 (55 శాతం)
అన్నీ సగటు యూనిట్‌కు	:	రూ.5.19
అసలు ఛార్జీలు సగటు	:	రూ.2.35
అదనపు ఛార్జీలు సగటు	:	రూ.284
సర్దుబాటు ఛార్జీలు సగటు	:	రూ.1.80 (యూనిట్‌కు)

పింఛన్ల వడపోత

- బొమ్ములూరులో సర్వే మొదలు
- సర్వేలో 12 బృందాలు
- లబ్ధిదారుల వివరాలు ప్రత్యేక యాప్‌లో నమోదు
- నేడూ కొనసాగనున్న సర్వే



బొమ్ములూరులో పింఛన్లను పరిశీలిస్తున్న అధికారులు

ప్రజాశక్తి-కృష్ణాప్రతినిధి

కూటమి ప్రభుత్వం సామాజిక పింఛన్ల వడపోతకు రంగం సిద్ధం చేస్తోంది. దీనిలో భాగంగా పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసిన గ్రామాల్లో రెండు రోజులు (సోమ, మంగళవారం) సర్వే నిర్వహిస్తున్నారు. తొలుత కృష్ణాజిల్లా గుడివాడ మండలం బొమ్ములూరు గ్రామంలో సోమవారం రీసర్వే మొదలెట్టారు. 12 బృందాలు సర్వేలో పాల్గొంటున్నాయి. ఒక్కో బృందంలో ఒక గెజిటెడ్ ఆఫీసర్, పక్క మండలానికి చెందిన సచివాలయ అధికారి ఉంటున్నారు. 24 మంది 12 బృందాలుగా వారికి నిర్దేశించిన ప్రాంతాల్లో లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పింఛన్ అర్హతలపై ప్రత్యేక యాప్‌లో 13 కాలమ్స్‌ను నమోదు చేస్తున్నారు. రెండో రోజు సర్వే పూర్తయిన తర్వాత ఆ సమాచారాన్ని నేరుగా రాష్ట్ర ప్రభుత్వానికి పంపుతారు. పైలెట్ ప్రాజెక్టు గ్రామాల్లో పూర్తయిన తర్వాత ఇతర ప్రాంతాలకు ఈ సర్వేను విస్తరించనున్నారు.

బొమ్ములూరులో వృద్ధాప్య, ఒంటరి మహిళలు, వికలాంగులు, వితంతు, ఆరోగ్య పింఛన్లు 468 ఉన్నాయి. రెండు రోజుల పాటు ఒక్కో బృందం గ్రామంలోని 40 మంది లబ్ధిదారుల ఇళ్ల వద్ద వెళ్లి సర్వే నిర్వహించాలి. మొదటి రోజు సగానికిపైగా పింఛనుదారుల ఇళ్లకు వెళ్లి సర్వే నిర్వహించాయి. పింఛనుదారుల అర్హతలపై (మిగతా 2లో)

పెండింగ్ వేతనాలివ్వండి

బందరు, విజయవాడల్లో ఆప్కాస్ కార్మికుల ధర్నా

వార్త 3లో



మచిలీపట్నం మున్సిపల్ కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న కార్మికులు

నవ ఆవిష్కరణలకు వేదిక పాలీటెక్ ఫెస్ట్

- కొత్త ఆలోచనలకు ప్రతిరూపంగా ప్రాజెక్టులు
- రాష్ట్ర సాంకేతిక విద్యా శాఖ జేడీ పద్మారావు

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్

నవ ఆవిష్కరణలకు పాలీటెక్ ఫెస్ట్ ఓ గొప్ప వేదిక అని, యువ మెదళ్ల నుంచి వచ్చిన కొత్త ఆలోచనలకు ప్రతిరూపంగా విద్యార్థుల ప్రాజెక్టులు ఉన్నాయని రాష్ట్ర సాంకేతిక విద్యా శాఖ జేడీ వి.పద్మారావు అన్నారు. సోమవారం విజయవాడలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో రీజనల్ పాలీటెక్ ఫెస్ట్-2024ను రాష్ట్ర సాంకేతిక విద్యాశాఖ జేడీ వి.పద్మారావు, ఎస్‌బీటీఈటీ కార్యదర్శి జీవీ రామచంద్రరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా పద్మారావు మాట్లాడుతూ రీజనల్ పాలీటెక్ ఫెస్ట్‌లో ఉమ్మడి కృష్ణాజిల్లా పరిధిలోని 5 ప్రభుత్వ, 10 ప్రైవేటు పాలిటెక్నిక్ కళాశాలల విద్యార్థులు 129 ప్రాజెక్టులను ప్రదర్శనకు (మిగతా 2లో)



ప్రాజెక్టులను పరిశీలిస్తున్న పద్మారావు

వరద బాధితులందరికీ సాయం అందించాలి

- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బాబూరావు
- సింగ్‌నగర్‌లో బాధితులతో కలిసి ధర్నా

ప్రజాశక్తి-విజయవాడ

బుడమేరకు వరదొచ్చి వంద రోజులు గడిచినా నేటికీ బాధితులందరికీ సాయం అందలేదని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. బుడమేరు వరద బాధితులందరికీ సహాయం అందించాలని, ముంపు నివారణకు శాశ్వత చర్యలు చేపట్టాలని కోరుతూ అజిత్ సింగ్ నగర్ ఫ్లైఓవర్ రోడ్ జంక్షన్‌లో సిపిఎం ఆధ్వర్యంలో బాధితులు సోమవారం ధర్నా నిర్వహించారు. ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ ప్లకార్డులు ప్రదర్శించారు. ఈ సందర్భంగా బాబూరావు మాట్లాడుతూ బుడమేరు వరద వల్ల కోట్ల రూపాయల ఆస్తి నష్టం జరిగిందన్నారు. గత ప్రభుత్వం ముంపు నివారణ నిర్లక్ష్యం చేసిందని, కూటమి ప్రభుత్వం శాశ్వత చర్యలు తక్షణమే చేపడుతుందని ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలన్నారు. కేంద్ర ప్రభుత్వం 7500 కోట్ల రూపాయలు ఆర్థిక సహాయం అందించాలని కోరారు. ప్రతి ఒక్క బాధితుడికి సహాయం అందిస్తామని సిఎం ఇచ్చిన హామీ పూర్తి స్థాయిలో అమలు చేయలేదన్నారు. ఇప్పటికీ వేలాది మందికి సహాయం అందలేదని చెప్పారు. ఎన్యుమరేషన్ తప్పులు తడకగా సాగిందని విమర్శించారు. బాధితులు ప్రభుత్వ కార్యాలయాల్లో వేలాదిగా దరఖాస్తులు చేసుకున్నారని, ప్రజాప్రతినిధుల చుట్టూ తిరిగారని, మంత్రులను కలిసి విన్నవించారని తెలిపారు. కూటమి ప్రభుత్వం బాధితులకు న్యాయం చేయడంలో విఫలమైందని, సరైన సమాధానం కూడా చెప్పటం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంపై ఒత్తిడి తేవడంలో విఫలమవుతోందన్నారు. ప్రజలు పెట్టుకున్న దరఖాస్తులను ఎందుకు పరిష్కరించడంలేదని ప్రశ్నించారు. క్షణాల్లో ఫిర్యాదులు పరిష్కరిస్తామని గొప్పలు చెప్పుకుంటున్న పాలకులు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. చిరు వ్యాపారులు, మధ్యతరగతి వ్యాపారులకు సహాయం అందలేదని, ఇన్సూరెన్స్ కంపెనీలు వన్ టైం సెటిల్మెంట్ (మిగతా 2లో)



సింగ్‌నగర్‌లో ధర్నా నిర్వహిస్తున్న వరద బాధితులు, సిపిఎం నాయకులు

మొదటిపేజీ తరువాయి

పింఛన్ల వడపోత

ప్రధానంగా ఆరా తీశాయి. పింఛనుదారుడు మూడు ఎకరాల మాగాణికన్నా ఎక్కువ విస్తీర్ణం భూమి కలిగి ఉన్నాడా? 300 యూనిట్లకన్నా ఎక్కువగా కరెంటు వినియోగిస్తున్నారా? కుటుంబ ఆదాయం, కుటుంబంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగి, పింఛనుదారులు ఎవరైనా ఉన్నారా, ఎన్ని చదరపు అడుగుల విస్తీర్ణంలోని గృహంలో నివశిస్తున్నారు? కుటుంబ ఆదాయం, ఆదాయ పన్ను చెల్లింపు తదితర అంశాలను యాప్‌లో నమోదు చేస్తున్నారు. సర్వే నేపథ్యంలో తమ పింఛనుకు కోత పడుతుందేమోనని లబ్ధిదారులు ఆందోళన చెందుతున్నారు.

కృష్ణాజిల్లాలో నెలవారీ 2,39,264 మంది లబ్ధిదారులు సామాజిక పింఛన్లు తీసుకుంటున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సామాజిక పింఛన్లను మూడు వేల నుంచి నాలుగు వేలకు పెంచింది. వికలాంగ, ఆరోగ్య పింఛన్లను భారీగా పెంచింది. అధికారంలోకి వచ్చిన తర్వాత ఆరు నెలలుగా నూతనంగా లబ్దిదారుల దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం కల్పించలేదు. ఈ నేపథ్యంలో సర్వే పూర్తయిన తర్వాత అనర్హులను తొలగించి నూతనంగా దరఖాస్తులకు అవకాశం కల్పిస్తుందనే ఊహాగానాలు సాగుతున్నాయి.

ఎన్‌టిఆర్ జిల్లా విజయవాడ అర్బన్‌లో కరకట్ట సచివాలయం పరిధిలో 378 మంది డేటాను మంగళవారం పరిశీలించనున్నారు. ఉదయం ఆరు గంటలకు ప్రక్రియను ప్రారంభించి వంద శాతం సర్వే పూర్తి చేసేలా తొమ్మిది బృందాలను అధికారులు ఏర్పాటు చేశారు. ఒక్కో బృందానికి 42 మంది పెన్షనర్ల పరిశీలన బాధ్యతను అప్పగించారు.

కొసరే ఎక్కువ

సర్దుబాటు ఛార్జీలను డిసెంబరులో ఇచ్చిన బిల్లుల నుండి ముక్కు పిండి రాబడుతోంది.దీంతో బిల్లుల్లో 10 శాతం నుండి 30 శాతం వరకు ఛార్జీలు పెరిగాయి. విజయవాడ అజిత్‌సింగ్ నగర్‌కు చెందిన కూరపాటి చంద్రశేఖర్ అనే వినియోగదారుడు నవంబరులో 26 యూనిట్ల మేర విద్యుత్‌ను వినియోగించగా, రూ.180 బిల్లు వచ్చింది. దీనిలో అసలు బిల్లు 49.40 రూపాయలు (మొత్తం బిల్లులో 27 శాతం)గా ఉంది. యూనిట్‌కు రూ.1.90 చొప్పున కరెంటు ఛార్జీలు వసూలు చేశారు. దీంతోపాటు 2014 నుండి 2019 వరకు ఐదేళ్లలో వినిగించుకున్న విద్యుత్‌కు సంబంధించిన సర్దుబాటు ఛార్జీలను ఇప్పటికే 28 నెలలు వసూలు చేశారు. దీనికి కొనసాగింపుగా డిసెంబరులో వచ్చిన బిల్లులో 29వ నెల సర్దుబాటు ఛార్జీలు రూ.29.47 విధించారు. 2024 అక్టోబర్లో చెల్లించిన విద్యుత్ బిల్లుపై సర్దుబాటు ఛార్జీలు రూ.32.80 వసూలు చేశారు. ఇప్పుడు తాజాగా 2022 ఏప్రిల్‌లో వాడిన కరెంట్‌పై ఇప్పుడు వేసిన సర్దుబాటు ఛార్జీలు 21.31 రూపాయలు. మొత్తం 3 రకాల సర్దుబాటు ఛార్జీలు కలిపి రూ.83.58 (47 శాతం)గా ఉన్నాయి. అలాగే ఇదే ప్రాంతానికి చెందిన కూరపాటి మధుబాబు నవంబరులో 51 యూనిట్ల విద్యుత్ వినియోగించుకున్నందుకు గాను రూ.265 బిల్లు వచ్చింది. దీనిలో అసలు ఛార్జీలు రూ.120 (మొత్తంగా బిల్లులో 45 శాతం) ఉండగా, కొసరు ఛార్జీలు అంటే సర్దుబాటు ఛార్జీలు, ఇతర ఛార్జీలు మొత్తంగా కలిపి 145 రూపాయలుగా (55 శాతం) ఉన్నాయి. 2014 -19 సంవత్సరాలకు సంబంధించి 29వ నెల సర్దుబాటు ఛార్జీలు రూ.56.42, 2022 ఏప్రిల్ సర్దుబాటు ఛార్జీలు రూ.10.35, 2024 అక్టోబర్ సర్దుబాటు ఛార్జీలు రూ.25.20 విధించారు. మొత్తం సర్దుబాటు ఛార్జీలు రూ.91.97 (35 శాతం)గా ఉన్నాయి.

వరద బాధితులందరికీ సాయం అందించాలి


కలెక్టర్‌కు వినతిపత్రం ఇస్తున్న సిపిఎం నాయకులు

పేరుతో పూర్తి సహాయం అందించకుండా మోసం చేశాయని తెలిపారు. ఇళ్ల నిర్మాణానికి ఐదు లక్షలు అందిస్తామని చెప్పిన హామీ అమలుకు నోచుకోలేదన్నారు. బ్యాంకు రుణాలు వాయిదా వేయలేదని, విద్యుత్ ఛార్జీలు రద్దు చేయలేదని, ఇంటి పన్ను, నీటి, డ్రైనేజీ ఛార్జీలను తగ్గించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆనాడు హడావిడి చేసిన ప్రజాప్రతినిధులు నేడు మొహం చాటేస్తున్నారని విమర్శించారు. తక్షణమే సచివాలయాల వారీగా బాధితులతో వార్డు సభలు నిర్వహించాలని, బాధితుల దరఖాస్తులను పరిశీలించాలని, పారదర్శకంగా సహాయం అందించాలని డిమాండ్ చేశారు. అనంతరం సిపిఎం జిల్లా కార్యదర్శి డి.వి.కృష్ణ, కాశీనాథ్, సత్యబాబు, శ్రీదేవి తదితరులతో కలిసి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ లక్ష్మీశను కలిసి బాబూరావు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు బి.రమణరావు, కె.దుర్గారావు, సిహెచ్ శ్రీనివాస్, ఎస్‌కె పీరూసాహెబ్, టి.ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

గోపిమూర్తి గెలుపు పట్ల యుటిఎఫ్ హర్షం



ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: తూర్పు, పశ్చిమ గోదావరి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో యుటిఎఫ్, ఇతర ఉపాధ్యాయ సంఘాలు బలపరిచిన పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి బొర్రా గోపిమూర్తి నాలుగు వేలకు పైగా మెజార్టీతో గెలుపొందడం చారిత్రక విజయమని యుటిఎఫ్ ఎన్టీఆర్ జిల్లా నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు సోమవారం విజయవాడలోని యుటిఎఫ్ రాష్ట్ర కార్యాలయంలో విజయోత్సవ సంబరాలు నిర్వహించారు. రాష్ట్ర నాయకులు కేక్ కట్ చేసి హర్షం వ్యక్తం చేశారు. విద్యారంగ పరిరక్షణకు, ఉపాధ్యాయుల సంక్షేమానికి గోపిమూర్తి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్‌పి మనోహర్‌కుమార్, జిల్లా అధ్యక్షుడు కె.శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి ఎ.సుందరయ్య, నాయకులు పి.నాగేశ్వరరావు, ఎ.గోపాలకృష్ణ, డి.హరి ప్రసాద్, ఎ.అనంతకుమార్, కె.సంజీవ రెడ్డి, ఎం.జోగిరాజు, కె.మల్లికార్జున్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నవ ఆవిష్కరణలకు వేదిక పాలీటెక్ ఫెస్ట్

ఉంచినట్లు తెలిపారు. కళాశాలలో చదువుకుంటున్న సమయంలోనే విద్యార్థులు మారుతున్న ఆధునిక సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా కొత్త ఆలోచనలకు రూపమిచ్చి ప్రాజెక్టులను రూపొందించడం ఆనందించదగ్గ విషయమని పేర్కొన్నారు. రియల్ టైమ్‌టెక్నాలజీస్‌కు సంబంధించి ప్రాక్టికల్ నైపుణ్యాలను మెరుగుపరుచు కునేందుకు ఇలాంటి ఫెస్ట్‌లు దోహదం చేస్తాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల్లో నైపుణ్యాల పెంపునకు అత్యంత ప్రాధాన్యమిస్తోందని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక 8వ డివిజన్ కార్పొరేటర్ చెన్నుపాటి ఉషారాణి, పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ ఎం.విజయసారథి తదితరులు పాల్గొన్నారు.

పనులు త్వరగా పూర్తి చేయండి

ప్రజాశక్తి-విజయవాడ

రోడ్డు పనులను త్వరగా పూర్తిచేసి ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాలని నగర కమిషనర్ ధ్యానచంద్ర అధికారులను ఆదేశించారు. సోమవారం నగరంలోని 37, 54, 55 డివిజన్లలోని కెనాల్ రోడ్, గాంధీ బొమ్మ సెంటర్, వించిపేట, నిజాం గేట్, ప్రాంతాలని పర్యటించి క్షేత్రస్థాయిలో జరుగుతున్న వివిధ రకాల పనులను పరిశీలించారు.

పర్యాటక ప్రదేశ సూచిక గోడపత్రిక ఆవిష్కరణ

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : జిల్లాలోని ప్రముఖ పర్యాటక ప్రదేశాల దూరాలను తెలిపే సూచిక బోర్డుల గోడ పత్రికను సోమవారం నగరంలో కలెక్టరేట్లోని సమావేశపు మందిరంలో జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఆవిష్కరించారు. జిల్లాలోని ముఖ్య పర్యాటక ప్రదేశాలు మంగినపూడి బీచ్, హంసలదీవి, మోపిదేవి సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవాలయం, కూచిపూడి నత్య కళాశాల, పెడన కలంకారి తదితర ప్రదేశాల దూరాలను తెలిపే విధంగా సూచిక బోర్డులను ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ బోర్డులు జిల్లా సరిహద్దు ప్రాంతం కామయ్యతోపు నుంచి ప్రారంభమవుతాయని, దీనితో పాటు పెనమలూరు సెంటర్, గోసాల, కంకిపాడు టోల్గేట్, ఉయ్యూరు, పామర్రు, కూచిపూడి, మోపిదేవి, అవనిగడ్డ, మచిలీపట్నం-విజయవాడ జాతీయ రహదారిలోని 216 వంతెన కింద (అండర్ బ్రిడ్జ్), మూడు స్తంభాల సెంటర్, తాళ్లపాలెం సెంటర్లలో పర్యాటకుల సౌకర్యార్థం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ, ఇన్చార్జి డిఆర్ఓ కెఆర్ఆర్సిఎస్డిసి శ్రీదేవి, బందరు ఆర్డిఓ కే.స్వాతి, పర్యాటక శాఖ జిల్లా అధికారి జి. రామలక్ష్మణరావు పాల్గొన్నారు.



గోడపత్రిక ఆవిష్కరిస్తున్న కలెక్టర్, జెసి, అధికారులు



పోలీసులతో మాట్లాడుతున్న సిపిఎం నాయకులు

పేదల ఇళ్లు కూల్చివేత : అడ్డుకున్న సిపిఎం నాయకులు

పెనమలూరు : పెనమలూరు నుండి చోడవరం వెళ్లే రోడ్డు హైస్కూల్ వద్ద చెరువు పక్కన నివాసం ఉంటున్న కుటుంబాల వారిని అధికారులు ఉన్న పళంగా ఇళ్లు ఖాళీ చేయమనడంతో ఘర్షణ వాతావరణం చోటుచేసుకుంది. విషయం సిపిఎం నాయకులకు తెలియగానే అధికారులతో మాట్లాడి కనీసం రెండు రోజులైనా గడువు ఇవ్వాలని, ఇప్పటికిప్పుడు ఎక్కడికి వెళ్లి ఉంటారని ప్రశ్నించారు. దీంతో వారు ఒకరోజు గడువు ఇచ్చారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు మాట్లాడుతూ పేదల ఇళ్లు ఖాళీ చేయిస్తున్నా టిడిపి, జనసేన, వైసిపి నాయకులు కనపడకపోవడం బాధాకరమని అన్నారు. కొందరు పేదలు తమకు ఇళ్లు రాలేదని సిపిఎం నాయకుల దృష్టికి తీసుకువచ్చారు. ఈ విషయమైన సిపిఎం నాయకులు తహసీల్దార్ దృష్టికి తీసుకెళ్లారు. ఇళ్లు రానివాళ్లు రాతపూర్వకంగా ఇస్తే ఇళ్లు వచ్చేటట్లు చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ హామీ ఇచ్చారు. పెనమలూరు మండలం సిపిఎంకార్యదర్శి. ఉప్పాడ త్రిమూర్తులు, పెనమలూరు మండల సిఐటియు కార్యదర్శి. ఎస్.కె కరీం, పెనమ లూరు గ్రామ సిపిఎం కార్యదర్శి. కొండ బాబు, సిపిఎం నాయకులు. బాలస్వామి, సిపిఐ నాయకులు పాల్గొన్నారు.

అదానీ అవినీతిపై విచారించాలని ధర్నా

ప్రజాశక్తి - గుడివాడ : అదానీ గ్రూపు కంపెనీ, క్రోనీ క్యాపిటలిజాన్ని ప్రోత్సహించడంలో కేంద్ర ప్రభుత్వ పాత్రపై దర్యాప్తు చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి గూడపాటి ప్రకాష్బాబు ఆధ్వర్యంలో సోమవారం స్థానిక గౌరీశంకరపురంలో సిపిఐ, ఏఐటియుసిల నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ఏఐటియుసి నియోజకవర్గ కార్యదర్శి చింతలూరి సత్యనారాయణ, పి.రంగారావు, జి.నాగశేషు, కె.వెంకయ్య పాల్గొన్నారు.

పెండింగ్ వేతనాలివ్వండి

బందరు, విజయవాడల్లో ఆప్కాస్ కార్మికుల ధర్నా

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : మచిలీపట్నం మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికుల పెండింగ్లో ఉన్న రెండు నెలల వేతనాలు వెంటనే చెల్లించాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) కృష్ణాజిల్లా గౌరవ అధ్యక్షులు బూర. సుబ్రహ్మణ్యం రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మచిలీపట్నం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం వద్ద మున్సిపల్ కార్పొరేషన్ పారిశుధ్య కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, పెండింగ్లో ఉన్న అక్టోబర్, నవంబర్ వేతనాలు వెంటనే చెల్లించాలని కోరుతూ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ఆప్కాస్ ద్వారా ప్రతినెల మొదటి వారంలోనే అందాల్సిన కార్మికుల వేతనాలు రెండు నెలలు పూర్తయి డిసెంబర్ 9వ తేదీ వస్తున్న ఇంతవరకు వారికి అందని పరిస్థితి అని, వెంటనే వారి వేతనాలు చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా సిఎఫ్ఎంఎస్ టెక్నికల్ ప్రాబ్లమ్ అంటూ కార్మికులకు వేతనాలు అందించని పరిస్థితి ఉన్నదని, కానీ ఆఫీసులో పనిచేస్తున్న అధికారులకు పర్మినెంట్ కార్మికులకు వేతనాలు మొదటి వారంలోనే అందిస్తున్నారన్నారు. అధికారులు స్పందించి వెంటనే వేతనాలు అందించాలని డిమాండ్ చేశారు. యూనియన్ అధ్యక్షురాలు సిహెచ్ బుల్లెమ్మ, యూనియన్ జిల్లా కార్య దర్శి డి. నాగమల్లేశ్వరరావు, నాయకులు ,టి వెంకటేశ్వరావు, పి సంజీవమ్మ, ఎర్రంశెట్టి విజయ, కష్ణవేణి, ఓసూరి శ్రీనివాస్, తాడిశెట్టి శ్రీను, కుమార్, బండి అంకయ్య, కే ఉమామహేశ్వరరావు, వై లలిత పాల్గొన్నారు.

ప్రజాశక్తి-విజయవాడ : మునిసిపల్ పారిశుధ్య కార్మికులకు మంగళవారం నాడు వేతనాలు మంజూరు కాకపోతే బుధవారం ధర్నా చేస్తామని ఎపి మునిసిపల్ కార్పొరేషన్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ (సిఐటియు) నగర ఆర్గనైజింగ్ కార్యదర్శి టి ప్రవీణ్ పేర్కొన్నారు. మున్సిపల్ కార్పొరేషన్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) నగర కమిటీ ఆధ్వర్యంలో మున్సిపల్ ఆప్కాస్ ఇంజనీరింగ్ కార్మికుల జీతాలు వెంటనే విడుదల చేయాలని సాయి బాబా గుడి మున్సిపల్ మస్టర్,సత్యనారాయణ పురం మస్టర్ ,ఎన్టీఆర్ కాంప్లెక్స్ మస్టర్,పార్కు సెక్షన్ మస్టర్ పాయింట్ వద్ద నిరసన కార్యక్రమాలు సోమవారం తెల్లవారుజామున జరిగాయి. ఈ సందర్భంగా మున్సిపల్ యూనియన్ నగర ఆర్గనైజింగ్ కార్యదర్శి టి ప్రవీణ్ మాట్లాడుతూ బుధవారం జరిగే ధర్నాకు నగరంలోని ఆప్కాస్ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ నగర కమిటీ సభ్యురాలు బుజ్జమ్మ, అలివేలు, రమణ, వెంకట్, కార్మికులు పాల్గొన్నారు

జక్కంపూడి రైతులకు న్యాయం చేయాలని వినతి


ప్రజాశక్తి-విజయవాడ : రైతులకు న్యాయం జరగకపోతే కోర్టుకైనా వెళ్లడానికి వెనుకాడేది లేదని రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పివి ఆంజనేయులు పేర్కొన్నారు. ల్యాంకో సంస్థకు చెందిన 400 కె.వి విద్యుత్ లైన్ సమస్యను సామరస్య పూర్వకంగా పరిష్కారం చేయాలని కోరుతూ విజయవాడ రూరల్ జక్కంపూడి బాధిత రైతులతో కలిసి రైతు సంఘం నేతలు ప్రజాఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ లక్ష్మీశకు సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ శాంతియుత వాతావరణంలో ల్యాంకో సంస్థ ప్రతినిధులు, బాధిత రైతులతో చర్చలు జరిపి, ఇరువర్గాలకు ఆమోదయోగ్యమైన రీతిలో మానవతా దృక్పదంతో రైతులకు న్యాయం చేయాలని, లేనట్లయితే ఆందోళనను ఉధృతం చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. జక్కంపూడి గ్రామంపరిధిలోని 11 టవర్లు, 40 ఎకరాల్లో



విద్యుత్ లైన్లు వేస్తున్నారని, వీటి వలన 20 మంది రైతులు, 150 మంది ప్లాట్స్ ఓనర్లు తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. ఈ సమస్య పరిష్కారానికి ఈ నెల 2వ తేదీన జిల్లా కలెక్టర్, జిల్లా జాయింట్కలెక్టర్ (జెసి) సమక్షంలో సంస్థ ప్రతినిధులు, రైతులతో జరిగిన సమావేశంలో ఒక కమిటీ వేసి,య అందుల్లో రైతులను కూడా భాగస్వాములను చేస్తామని కలెక్టర్ ఇచ్చిన హామీని సైతం తుంగలో తొక్కి , దానికి పూర్తి విరుద్ధంగా వ్యవహరించడం దారుణమని అన్నారు.

భూసమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు

ప్రజాశక్తి-మోపిదేవి : భూ సంబంధిత సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తు న్నట్లు సర్పంచ్ దిడ్ల జానకి రాంబాబు పేర్కొన్నారు. మోపిదేవి మండలంలోని కొక్కిలిగడ్డ గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద సోమవారం సర్పంచ్ రాంబాబు అధ్యక్షతన రెవిన్యూ సదస్సును నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న తాసిల్దార్ మేడపాటి శ్రీవిద్య, మండల సర్వేయర్ రామకష్ణలు పాల్గొని, గ్రామస్తుల నుంచి అర్జీలు స్వీకరించారు. భూ సమస్యలు త్వరితగతిన పరిష్కరించేందుకు రెవిన్యూ సదస్సులు దోహదపడ తాయని ఈ సందర్భంగా తాసిల్దార్ శ్రీవిద్య తెలిపారు. గత ఎన్నో సంవత్సరాల నుంచి పరిష్కారం కాని పలు సమస్యలను రైతులు అధికారుల దష్టికి తీసుకువెళ్లారు. గ్రామానికి చెందిన మత్తి కష్ణారావు 2016 వ సంవత్సరంలో కరకట్ట ఆధునికీకరణ పనులలో నష్టపోయిన తన భూమికి సంబంధించిన నగదు నేటి వరకు తనకు అందలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ కార్యనిర్వాహణ అధికారి జోగి ప్రవీణ, మండల పరిషత్ కో ఆప్షన్ సభ్యులు చందన రంగారావు, కార్యదర్శి వాకా రవికుమార్ పాల్గొన్నారు.




మోపిదేవిలో...

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : రెవిన్యూ గ్రామ సభల ద్వారా భూ సమస్యలు పరిష్కారం అవుతాయని తాసిల్దార్ లోక రాజు అన్నారు. మండలంలోని మామిడి కోళ్ల గ్రామంలో సోమవారం గ్రామసభను ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ భూముల్లో సమస్యలు ఉన్న రైతులు అర్జీ రూపంలో గ్రామ సభలో సమర్పిస్తే వెంటనే పరిష్కారం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ పర్వీన్ సుల్తానా, ఆర్ ఐ శివకుమార్, వీఆర్వో వెంకన్న, కార్యదర్శి దాసరి భాగ్యరాజు, తదితరులు పాల్గొన్నారు.

వాహనాల తనిఖీ : కేసులు నమోదు

ప్రజాశక్తి - నందివాడ : మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న ముగ్గురిపై నందివాడ పోలీసులు కేసులు నమోదు చేశారు. నందివాడ ఎస్ఐ కె శ్రీనివాస్ కథనం ప్రకారం సిఐ సోమేశ్వరావు పర్యవేక్షణలో నందివాడ మండలం లోని జొన్నపాడు సెంటర్లో ఈ నెల రోజులలో మండలంలోని వాహనాలు తనిఖీ చేయగా, మద్యం సేవించి వాహనాలను నడుపుతున్న ముగ్గురు వ్యక్తులను కోర్టులో ప్రవేశపెట్టి మూడు వాహనాలపై ఒక్కొక్కరికి రూ.10వేలు చొప్పున రూ.30వేలు జరిమానా విధించారన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదని, మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.



మద్యం పరీక్షలు చేస్తున్న పోలీసులు

ఆటో ప్రమాద బాధితులకు పరామర్శ

ప్రజాశక్తి-గూడూరు : గూడూరు మండలం మల్లవోలు గ్రామానికి చెందిన కూలీలు సోమవారం వ్యవసాయ పనుల నిమిత్తం ఆటోలో పెనమలూరు వెళుతుండగా పామర్రు మండలం కురుమద్దాలి ఫ్లై ఓవర్ వద్ద ఆటో టైర్ పగలడంతో బోల్తా కొట్టింది. ఈ ప్రమాదంలో మల్లవోల్లు గ్రామానికి చెందిన 14 మంది గాయాల పాలయ్యారు. వారిని వెంటనే మచిలీపట్నం ప్రభుత్వాసుపత్రికి తరలించగా పెడన నియోజవర్గ శాసనసభ్యులు కాగిత కష్ణ ప్రసాద్ పరామర్శించి గాయాల పాలైన వారికి మెరుగైన చికిత్స అందించాలని వైద్యులను కోరారు. గూడూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పోతన స్వామి, గోపి నాగబాబు, బత్తిన వీరబాబు, పోతుల రాము, పూల నాగరాజు తదితరులు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారిని పరామర్శించారు.

సభ్యత్వ నమోదు వేగవంతం చేయాలి

ప్రజాశక్తి-అవనిగడ్డ : నియోజకవర్గ పరిధి లోని టిడిపి సభ్యత్వ నమోదును వేగవంతం చేయాలని నియోజకవర్గ పరిశీలకులు కనపర్తి శ్రీనివాసరావు సూచించారు. సోమవారం పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ స్థాయి సమన్వయకమిటీ సభ్యుల సమావేశం నిర్వహించారు. సభ్యత్వ నమోదు కార్యక్రమం వేగవంతంగా జరగకపోవడాన్ని సమీక్షించారు. ఈ సందర్భంగా 30 శాతం మంది ఓటర్లకు సభ్యత్వం ఇచ్చేలా పార్టీ నేతలు కృషి చేయాలని సూచించారు. ఈకార్యక్రమంలో పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు, మాజీ ఎఎంసి చైర్మన్ మండవ బాలవర్ధిరావు, పార్టీ నాయకులు రావి వెంకటేశ్వరరావు, కోడూరు, నాగాయలంక, చల్లపల్లి మండల పార్టీ అధ్యక్షులు బండే శ్రీనివాసరావు, మెండు లక్ష్మణరావు, మోర్లా రాంబాబు, దిలీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



నేత్రదానం

ప్రజాశక్తి-కంకిపాడు : ఎవరికి వారు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి, అవయవ దానం చేయడం ద్వారా పలువురికి ఉపయోగపడటమే కాకుండా, మరణించిన తరువాత కూడా సజీవంగా ఉండగలిగే మహత్తరమైన అవకాశం అవయవదానం ద్వారా కలుగుతుందని కంకిపాడు మండల టిడిపి సీనియర్ నాయకులు, కంకిపాడు ప్రభుత్వాసుపత్రి మాజీ చైర్మన్ యలమంచిలి కిషోర్ బాబు అన్నారు. స్థానిక చిట్టూరి రామస్వామి వీధిలో నివాసం ఉండే విశ్రాంత ఉపాధ్యాయురాలు మహాదాస్యం రామలక్ష్మమ్మ మృతిచెందగా వారి కుటుంబ సభ్యులు నేత్రదానం చేయడానికి ముందుకు రావడంతో లయన్స్ ఇంటర్నేషనల్కు చెందిన లయన్ మద్దుల గోవిందరావు సహకారంతో మృతురాలి నేత్రాలను సేకరించారు. ఈ సందర్భంగా మృతురాలి కుటుంబ సభ్యులను కిషోర్బాబు అభినందనలు తెలిపారు.

అవినీతిపై పోరాటం సాగిద్దాం : ఇంతియాజ్



కవిసమ్మేళనంలో పాల్గొన్న ప్రముఖులు

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : అవినీతి అనేది ప్రపంచ దేశాలన్నింటినీ ప్రభావితం చేస్తున్న ఒక సామాజిక, రాజకీయ, ఆర్థిక సమస్య అని విశ్రాంత ఐఎఎస్ అధికారి ఎ.ఎమ్.డి. ఇంతియాజ్ పేర్కొన్నారు. పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్, ఆంధ్ర లయోల కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం ఉదయం విజయవాడలోని ఆంధ్ర లయోల కళాశాలలో 'అంతర్జాతీయ అవినీతి వ్యతిరేక దినం' సందర్భంగా 'అవినీతి అంతం – అదే మన పంతం' అనే అంశంపై కవిసమ్మేళనం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఇంతియాజ్ మాట్లాడుతూ ప్రజాస్వామ్య సంస్థల పునాదుల్ని ఈ అవినీతి బలహీన పరుస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ మాజీ జాతీయ అధ్యక్షులు డాక్టర్ సమరం మాట్లాడుతూ అవినీతి ప్రజాస్వామ్య వ్యవస్థల్ని బలహీనపరిచి, ఆర్థికాభివృద్ధిని కుంటుపరిచి, ప్రభుత్వాల అనిశ్చిత స్థితికి దారి తీయిస్తుందని వివరించారు. అనంతరం విజయనగరం జిల్లా గుర్ల మండలానికి చెందిన అసిస్టెంట్ సబ్ ఇన్‌స్పెక్టర్ డాక్టర్ బి.కామేశ్వరరావు చేస్తున్న సేవలకు, ఆయన నిజాయితీని అభినందిస్తూ ఉత్తమ సేవా పురస్కారం అందజేశారు. ఈ కార్యక్రమానికి వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ మాజీ అంతర్జాతీయ అధ్యక్షులు వేముల హజరత్తయ్య సభాధ్యక్షులుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.ఎ.పి.కిషోర్, వైస్ ప్రిన్సిపాల్ కిరణ్, గాంధీ దేశం వెల్ఫేర్ ట్రస్ట్ వ్యవస్థాకులు ఆర్.ఆర్.గాంధీ నాగరాజన్ పాల్గొన్నారు. 13 మంది రచయితలు తమ కవితలతో సభను ఉత్తేజపరిచారు. పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు కె.మురళీమోహన్ రాజు, తెలుగు శాఖాధ్యక్షులు డాక్టర్ కె.శేఖర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. డాక్టర్ ఆర్.రవీంద్రభాస్, డాక్టర్ డి.కృపారావు, బి.వెంకటేశ్వరరావు, స్నేహల విమల్ శుక్ల పాల్గొన్నారు.

అంతర్జాతీయ సదస్సుకు కల్మా బేగం



ప్రజాశక్తి - వన్‌టౌన్ : టర్కీలోని ఎస్ఐఐఆర్‌టి యూనివర్శిటీ, తమిళనాడు పెరంబదూరులోని ధనలక్ష్మి యూనివర్శిటీ సంయుక్తంగా నిర్వహించనున్న అంతర్జాతీయ సదస్సుకు కె.బి.ఎన్.కళాశాల గణిత విభాగాధిపతి పఠాన్ కల్మాబేగం ఎంపిక య్యారని ఆ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.కృష్ణవేణి సోమవారం తెలిపారు. ఈనెల 13, 14 తేదీల్లో చెన్నైలో జరుగనున్న సదస్సులో ఆమె పజ్జి లాజిక్ అండ్ కాగ్నేటివ్ క్యూటింగ్, ఎ సింథటిక్ అప్రోచ్ టు ఇంటెలిజెంట్ సిస్టమ్స్ అనే అంశంపై తన పరిశోధన పత్రాన్ని సమర్పిస్తారని పేర్కొన్నారు.



సభ్యత్వ నమోదులో అధ్యక్షుడు శివాజీ ముదిరాజ్ తదితరులు

42వ డివిజన్లో ఇంటింటికీ టిడిపి సభ్యత్వ నమోదు

ప్రజాశక్తి - భవానీపురం : రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఎన్టీఆర్ జిల్లా పార్లమెంటు సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని) సూచనలతో పశ్చిమ నియోజకవర్గం 42వ డివిజన్ అధ్యక్షులు శివాజీ ముదిరాజ్, సీనియర్ నాయకులు ముదిగొండ శివ అధ్యక్షతన బూత్ వారీ సభ్యత్వం నమోదు సోమవారం ఇంటింటికీ వెళ్లి నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో బూత్ కన్వీనర్లు కేశన రమేష్, బొరిగొర్ల వెంకట్రావు, మెడిసెట్టి శివ, శ్రీకాంత్, రవి, స్థానిక టిడిపి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

సీనియర్ జర్నలిస్టు కరీం మృతి



ప్రజాశక్తి - నందిగామ : నందిగామకు చెందిన సీనియర్ జర్నలిస్టు షేక్ కరీం(76) సోమవారం మృతి చెందారు. ఆయనకు భార్య, పిల్లలు వున్నారు. కరీం పలు దిన, వార, పక్ష, మాసపత్రికలకు జర్నలిస్టుగా, ఎడిటర్‌గా పని చేశారు. రాజన్న రాజ్యం దినపత్రిక ఎడిటర్‌గా పని చేశారు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో కరీం పత్రికలు నడిపారు. కరీం మృతి పట్ల నందిగామ జర్నలిస్టులు సంతాపం తెలిపారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు.

పాల ఉత్పత్తిదారుల ఆర్థికాభివృద్ధికి కృషి



చెక్కులు పంపిణీ చేస్తున్న ఆంజనేయులు, తదితరులు

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : చిల్లకల్లు పాలశీతలీకరణ కేంద్రం ఆవరణలో పాల ఉత్పత్తిదారుల సమావేశ భవనంలో సోమవారం క్లస్టర్ పరిధిలోని 111 పాల సహకార సంఘాలకు రూ.87.82 లక్షలు ఆయా సంఘాల అధ్యక్షులు – అధ్యక్షురాండ్రులకు చైర్మన్ చలసాని ఆంజనేయులు చేతుల మీదుగా చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కృష్ణ మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు, మేనేజింగ్ డైరెక్టర్ కొల్లు ఈశ్వరబాబు మాట్లాడుతూ విజయ డైరీ విజయవాడ దినదినాభివృద్ధి చెందుతుంది. మన గ్రామాలు మన రైతులు మన పాలు మన సంస్థ మన వినియోగదారులు అనే నినాదంతో మన పాడి రైతుల లాభాలు కోసం రైతుల కష్టానికి ప్రతిఫలం ఇవ్వడానికి పాల ధరను బోనసును పెంచినట్లు తెలిపారు. పాల ధర బోనస్‌తో కలుపుకుని కేజీ ఫ్యాట్‌కు రూ.902లు ధర ఇస్తున్నట్లు తెలిపారు. పశు ఆరోగ్యం కోసం పశు వైద్య శిబిరాలు, పశువులకు ఇన్సూరెన్స్, పాడి రైతులకు ఎ సి టి, కళ్యాణమస్తు, క్షీర బంధు, ప్రతిభ వంటి పథకాలతో పాటు పాడి రైతుల కోసం ఆరోగ్య వైద్య శిబిరాలు, మంచి నాణ్యమైన బ్రీడెడ్ సెమెన్, నాణ్యమైన పశుదాణా, జలగ మందులు, మినరల్ మిక్చర్, సూపర్ నేపియర్ గడ్డి కణుపులను రైతుల గడప వద్దకు ఇస్తున్నట్లు తెలిపారు. కృష్ణా మిల్క్ యూనియన్ పాలకవర్గ సభ్యులు నెలకుదిటి నాగేశ్వరరావు, చెరుకూరి లవయ్య, ట్రస్టు సభ్యులు కోకా వెంకటేశ్వరరావు, పాల శీతల కేంద్రం మేనేజర్ బి.నరేష్, వివిధ సంఘాల అధ్యక్షులు, అధ్యక్షురాండ్రులు, వేతన కార్యదర్శిలు, చిల్లకల్లు క్లస్టర్ సిబ్బంది పాల్గొన్నారు.

నగలు చోరీ చేసిన మహిళ అరెస్టు

ప్రజాశక్తి - తిరువూరు : ఆటోలో ప్రయాణిస్తున్న మహిళ నుండి రూ.12.50 లక్షల విలువగల 275 గ్రాముల బంగారు నగలు చోరి చేసిన ఇద్దరు మహిళల్లో ఒకరిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. తిరువూరు పోలీస్ స్టేషన్‌లో సోమవారం జరిగిన విలేకర్ల సమావేశంలో రూరల్ డిసిపి మహేశ్వరరాజు కేసు వివరాలను వెల్లడించారు. ఈ నెల 7న బంగారు ఆభరణాలతో విజయవాడ నుండి కంచి నవ్యశ్రీ బస్సులో తిరువూరు వస్తుంది. ఆమెను వెంబడిస్తూ ఇద్దరు మహిళలు అదే బస్సులు ఉన్నారు. నవ్యశ్రీ బంగారు ఆభరణాలు ఉన్న బ్యాగ్‌తో తిరువూరు మధిర రోడ్డులో బస్సు దిగి ఆటో ఎక్కింది. అదే ఆటోలో ఆఇద్దరు మహిళలు కూడా ఎక్కారు. మధ్యలో ఆ మహిళలు జైభావి సెంటర్‌లో ఆటో దిగారు. నవ్యశ్రీ ఇంటికెళ్ళి బ్యాగు చూడగా ఆభరణాలు లేకపోవడంతో ఆ ఇద్దరు మహిళలపై పోలీసులకు ఫిర్యాదు చేసింది. సిఐ గిరిబాబు పర్యవేక్షణలో ఎస్ఐ సత్యనారాయణ కేసు దర్యాప్తు ప్రారంభించారు. బస్సు దిగి ఆటో ఎక్కి, దిగిన ప్రదేశాల్లో ఉన్న సిసి కెమెరాలలో నిందితులను గుర్తించారు. ఈ క్రమంలో దొంగిలించిన మహిళల్లో మేకల లక్ష్మిని తిరువూరు పశువుల సంత వద్ద అరెస్టు చేసి ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. దొంగతనం చేసిన 24గంటల్లో నిందితులను అరెస్ట్ చేసి చోరీ చేసిన బంగారాన్ని రికవరీ చేసిన సీఐ గిరిబాబును ఎస్ఐలు సత్య నారాయణ, వెంకటరావు, సిబ్బందిని డిసిపి అభినందించి రివార్డులు అందజేశారు. ఏలూరు జిల్లా చింతలపూడి గ్రామానికి చెందిన మేకల లక్ష్మి, మేకల సరోజినీలు బస్సుల్లో వెళ్లే పాసింజర్ బ్యాగుల్లో డబ్బు, బంగారు ఆభరణాలు దొంగ లిస్తూ జల్సా చేస్తుంటారని డిసిపి తెలిపారు. సరోజిని పరారీలో ఉందని, త్వరలోనే పట్టుకొని అరెస్ట్ చేస్తామని చెప్పారు. ఈ సమావేశంలో మైలవరం ఎసిపి వై.ప్రసాదరావు పాల్గొన్నారు.

కేరళ సంఘీభావ సభను జయప్రదం చేయండి : సిఐటియు



కరపత్రాలు ఆవిష్కరిస్తున్న సుధాకర్, తదితరులు

ప్రజాశక్తి - మైలవరం : ఈ నెల 11న విజయవాడలో జరిగే కేరళ సంఘీభావ సభను జయప్రదం చేయాలని సిఐటియు మండల కార్యదర్శి సిహెచ్.సుధాకర్ పిలుపునిచ్చారు. కేరళ సంఘీభావ సభను జయప్రదం చేయాలని కోరుతూ స్థానిక నూజివీడు రోడ్‌లోని గాంధీ గ్రంథాలయంలో సోమవారం ముఠా కార్మికులతో కలిసి కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేరళ రాష్ట్రం అక్షరాస్యతలో దేశంలోనే అగ్రస్థానంలో ఉందన్నారు. కార్మికుల కనీస నెల వేతనం రూ.26 వేలు పైగా ఉందని వలస కార్మికులను అతిథి కార్మికులగా గుర్తించి అన్ని వసతులు సమకూర్చారన్నారు. 30 రకాల వెల్ఫేర్ బోర్డులు ఏర్పాటు చేసి ప్రజలకు సేవలు అందిస్తుందని, ప్రత్యామ్నాయ విధానాలు అమలపరుస్తున్న కేరళ ప్రభుత్వంపై కేంద్ర ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరిస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ఈ వైఖరిని దేశ ప్రజలందరూ ఖండించాలని ఈనెల 11న విజయవాడ బందర్ రోడ్‌లోని మాకినేని బసవ పున్న విజ్ఞాన కేంద్రంలో జరిగే సభకు ఎఐకెఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి విజ్జు కృష్ణన్న, మాజీ మంత్రివర్యులు వడ్డే శోభనాద్రి ఈశ్వరరావు పాల్గొంటారన్నారు. ఈ కార్యక్రమంలో ముఠావర్కర్స్ యూనియన్ మండల కార్యదర్శి బి.మారేశ్వరరావు, ముఠావర్కర్ యూనియన్ నాయకులు ఉపతల నారాయణ, వెంకటేశ్వరరావు, తంబి రామారావు, చెన్నారావు, కుప్పాల దినేష్ తదితరులు పాల్గొన్నారు.

కమ్యూనిటీ హాలుకు స్థలం కేటాయించాలని వినతి

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : కాపు కమ్యూనిటీ హాలు నిర్మాణానికి స్థలం మంజూరు చేయాలని ఎంఎల్ఎ శ్రీరాం తాతయ్యకు వంగవీటి మోహనరంగా సేవా సమితి సభ్యులు వినతిపత్రం అందించారు. పట్టణంలో లైన్స్ క్లబ్ పక్కన మున్సిపల్ స్థలంలో మంజూరు చేయాలని కోరారు. సోమవారం ఎంఎల్ఎను ఆయన నివాసంలో కలిసి వినతిపత్రం అందజేశారు. కాపు కమ్యూనిటీ సభ్యులు చిరకాల కోరిక అయిన భవన నిర్మాణం జరిగితే ఇతర కులస్తులకు కూడా ఉపయోగపడేలా దీన్ని తీర్చిదిద్దుతామని కాపు సంఘం సభ్యులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పసుపులేటి శ్రీను, మనోహర్ వట్టెం, చిలుకూరు హరి, గోవిందు, మణికంఠ, ఈమని కిషోర్, ఎర్రంశెట్టి ఆంజనేయులు, గోపి, చిలుకూరు శివ తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి



ప్రజాశక్తి - విస్సన్నపేట : ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ఎస్ఐ రామకృష్ణ అన్నారు. మండల పరిధిలోని ఆటో డ్రైవర్లతో ఎస్ఐ రామకృష్ణ స్థానిక పోలీస్ స్టేషన్‌లో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆటో డ్రైవర్లందరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ఆటోలకు రేడియం స్టిక్కర్లు ఏర్పాటు చేసుకోవాలని, ఈ– చలనాలుంటే వెంటనే చెల్లించాలని పత్రాలు సక్రమంగా ఉంచుకొని నిబంధనలు పాటించాలని తెలిపారు. అనంతరం కొండపర్వ రోడ్డులో, రెడ్డిగూడెం రోడ్డులో రోడ్డుకి ఇరువైపులా చెట్లు వాలిపోవడంతో ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయని వాటిని జెసిపితో తొలగించారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

దుర్గమ్మను దర్శించుకున్న ప్రిన్సిపల్ సెక్రటరీ

ప్రజాశక్తి - వన్‌టౌన్ : ఇంద్రకీలాద్రి దుర్గమ్మ దర్శనార్థం దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎస్. సత్యనారాయణ సోమవారం విచ్చేశారు. వీరికి ఆలయ డిప్యూటీ ఇఒ ఎం.రత్న రాజు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి అమ్మవారి దర్శనం చేయించారు. అనంతరం వేద పండితుల ఆశీర్వచనం, అమ్మవారి శేషవస్త్రం, ప్రసాదం, చిత్ర పటం అందజేశారు.

శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఇంద్రకీలాద్రి దుర్గమ్మ దేవస్థానానికి శ్రీ బాలాజీ నగర్, తిరుపతికి చెందిన దాత ఎం. సుబ్రహ్మణ్యం రెడ్డి, కుసుమాంబలు శ్రీ అమ్మవారి దేవస్థానంలో జరిగే అన్నదానం నిమిత్తం రూ. లక్షా 15 వేలు, స్వర్ణ తాపడం పనుల నిమిత్తం మరో రూ.2 లక్షలు ఆలయ అధికారులను సోమవారం కలిసి విరాళంగా చెక్కు రూపంలో అందజేశారు.

విటిపిఎస్ కాల్వలో గుర్తు తెలియని మృతదేహం

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : ఇబ్రహీంపట్నంలోని విటిపిఎస్ కూలింగ్ కెనాల్ స్టేజ్ 1 గేట్ వద్ద సోమవారం సాయంత్రం గుర్తు తెలియని వ్యక్తి పడి మృతి చెందాడు. అతని వివరాలు తెలియలేదు. అతను 5'5"అడుగుల ఎత్తు ఉండి సుమారు 50 మధ్య 60 వయస్సు ఉంటుంది. నల్ల జుట్టు కలిగి బిస్కెట్ కలర్ చొక్కపై సిమెంట్, తెలుపు, నలుపు నిలువు గీతాలు కలిగిన ఫుల్ హ్యాండ్ చొక్కా, మెడలో ఎరుపు రంగు గల తాయత్తు ధరించి ఉన్నాడు. తన కాలర్‌పై నాచారం అడ్రస్ కలిగిన 9866587054 నెంబర్ ఉంది. అతని వివరాలు తెలిస్తే ఇబ్రహీంపట్నం పోలీసు స్టేషన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ చంద్ర శేఖర్ 9440627084, గుంటుపల్లి సెక్టార్ ఎస్ఐ విజయలక్ష్మి 9059121109 లకు తెలపాలని పోలీసులు తెలిపారు.

సారా కేసుల్లో ఐదుగురు బైండోవర్

ప్రజాశక్తి - రెడ్డిగూడెం: సారా విక్రయిస్తున్న పాత ముద్దాయిలైన ఐదుగురిని రెడ్డిగూడెం తహశీల్దార్ సుశీలదేవి ఎదుట బైండ్ ఓవర్ చేసినట్లు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఎస్ఐ శ్రీనివాస్ తెలిపారు. రెడ్డిగూడెం గ్రామానికి చెందిన ఉప్పతల బాబూ రావ్, చింతిరాల కుమారి, నాగుల కుమారి, పెదగమల్ల వెంకటేశ్వరమ్మ, భరోధ్ చిన్ని, సిద్ధార్థనగర్ తండాకు చెందిన వారిని సోమవారం తహశీల్దారు కార్యాలయంలో తహశీల్దార్ సుశీలదేవి ఎదుట బైండ్ ఓవర్ చేసినట్లు ఆయన తెలిపారు.

దుప్పట్లు పంపిణీ

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : రంగాపురం గ్రామంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల బాలికల పాఠశాలలో విద్యార్థులకు తహశీల్దార్ పివి.ప్రసాదరావు ఆర్థిక సహాయంతో దుప్పట్లు పంపిణీ చేశారు. ఏలూరు జిల్లా ఆగిరిపల్లి మండలం తహశీల్దార్‌గా పనిచేస్తున్న పివి ప్రసాద్‌రావు ఆర్థిక సహాయంతో దుప్పట్లు అందజేశారు.



దుప్పట్లు అందుకున్న విద్యార్థులు

అర్జీలను సకాలంలో పరిష్కరించాలి : కలెక్టర్



అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్, జెసి, ఇతర అధికారులు

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : ప్రజల నుండి స్వీకరించిన అర్జీలను అత్యంత ప్రాధాన్యతగా భావించి సకాలంలో పరిష్కరించడానికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. సోమవారం నగరంలోని కలెక్టరేట్ సమావేశపు మందిరంలో ఆయన జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ, ఇన్చార్జి డిఆర్ఓ కె ఆర్ ఆర్ సి ఎస్ డి సి శ్రీదేవి, అదనపు ఎస్పీ వీవీ నాయుడు, బందరు ఆర్డిఓ కే.స్వాతిలతో కలిసి వివిధ ప్రాంతాల నుంచి తరలి వచ్చిన ప్రజల వద్ద నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా కలక్టర్ మాట్లాడుతూ ప్రజలు అందించిన అర్జీలు పై సమగ్ర విచారణ జరిపి పరిష్కరించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు.

– తన ధాన్యంతో పాటు తన కుమారుడికి చెందిన ధాన్యం మొత్తం 477 బస్తాలు మిల్లుకు వెళ్లకుండా కళ్లం వద్దే ఉండిపోయాయని, దీనిపై అధికారులెవరూ పట్టించుకోవడం లేదని ఉయ్యూరు మండలం రొయ్యూరుకు చెందిన లుక్కా ఓంకారం కలెక్టర్కు అర్జీ ద్వారా విన్నవించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జాయింట్ కలెక్టర్ సంబంధిత అధికారులతో అప్పటికప్పుడు ఫోన్ ద్వారా మాట్లాడి ధాన్యం తరలింపుకు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

– తన కొడుకు మల్లా కొండ పుట్టుకతో పూర్తి వికలాంగుడని ఒకరి సహాయం లేకుండా తన పనులు ఏవీ చేసుకోలేడని వివరిస్తూ ప్రస్తుతం రూ.6వేల పింఛను పొందుతున్నాడని, రూ.15 వేల పింఛను మంజూరు చేయాలని పెడన పదవ వార్డుకు చెందిన మల్లా శాంతి అర్జీ సమర్పించారు.

– మరణించిన వారిని ఖననం చేయుటకు స్మశాన వాటిక లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, తమ అభ్యర్థనను పరిశీలించి స్మశాన వాటికకు స్థలం మంజూరు చేయాలని కంకిపాడు మండలం, ఉప్పులూరు గ్రామస్తులు కలెక్టర్కు విన్నవించారు.

ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో కే కన్నమనాయుడు, జిల్లా నీటి యాజమాన్య సంస్థ పిడి శివ ప్రసాద్, ఎలక్ట్రికల్ ఎస్ఈ సత్యానందం ,పంచాయతీరాజ్ ఎస్ఇ రమణారావు, డిపిఓ డాక్టర్ జే అరుణ, జిల్లా పరిశ్రమల శాఖ మేనేజర్ ఆర్ వెంకట్రావు, జిల్లా ఉపాధి అధికారి విక్టర్ బాబు పాల్గొన్నారు.



సమస్యలు వింటున్న ఎస్పి

ఫిర్యాదులు నిర్దిష్ట సమయంలో పరిష్కరించాలి : ఎస్పి

'మీకోసం'లో అందిన ఫిర్యాదులను నిర్దిష్ట సమయంలో పరిష్కరించాలని జిల్లా ఎస్పీ ఆర్. గంగాధరరావు సూచించారు. జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" మీ కోసం కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ ఆర్. గంగాధర రావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజల నమ్మకాన్ని నిలబెట్టడంలో భాగంగా, ప్రజా ఫిర్యాదుల పరిష్కారానికి జిల్లా పోలీసులు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా శ్రద్ధ తీసుకోవాలని ఆదేశించారు. ఫిర్యాదుల పరిష్కారం ద్వారా పోలీసులు తమ సేవా దక్పథాన్ని మరింత మెరుగు పరచాలని, ప్రజలలో విశ్వాసాన్ని పెంపొందించాలని ఎస్పీ పేర్కొన్నారు.

కరాటేలో 'కొమ్మారెడ్డి' విద్యార్థుల ప్రతిభ



ప్రజాశక్తి-బంటుమిల్లి : బంటుమిల్లిలోని కోమ్మారెడ్డి పబ్లిక్ స్కూల్ విద్యార్థులు గుంటూరులోని ఎన్టీఆర్ మున్సిపల్ ఇండోర్ స్టేడియం బృందావన్ గార్డెన్స్లో జరిగిన నేషనల్ ఓపెన్ కరాటే ఛాంపియన్షిప్ 2024లో ప్రథమస్థానం సాధించారు. వివిధ రాష్ట్రాల నుండి సుమారు 400 మంది విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొన్నారు. ఎండి ఫరాన్ (మూడవ తరగతి) ఎనిమిది సంవత్సరాల కటా విభాగంలో ప్రథమ స్థానం సాధించారు. హర్షిని 'నాలుగవ తరగతి) 9 సంవత్సరాల కటావిభాగంలో ప్రథమ స్థానం సాధించారు. అద్భుత ప్రతిభ కనబరిచిన విద్యార్థులను స్కూల్ డైరెక్టర్ శ్రీ కొమ్మారెడ్డి కిషోర్, స్కూల్ సెక్రెటరీ, కరస్పాండెంట్ కెకెఎస్ వి జి శోభ , స్కూల్ హెచ్ఎం శ్రీనివాసరావు, కరాటే కోచ్ వెంకటేశ్వరరావు, ఉపాధ్యాయులు అభినందించారు

ఎస్జిటి పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానం

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : రాష్ట్ర ఉన్నత న్యాయ స్థానం వారి ఆదేశాలను అనుసరించి సెయింట్ జోసెఫ్స్ ప్రాథమిక పాఠశాల, జూపూడి, ఇబ్రహింపట్నం మండలం, ఎన్టిఆర్ జిల్లాలో ఖాళీగా ఉన్న రెండు సెకండరీ గ్రేడ్ టీచర్స్ (యస్జిటి) పోస్టులను ఓసి, ఎస్సి అభ్యర్థులతో భర్తీ చేయుటకు ఉత్తర్వులను జారీ చేసినట్లు జిల్లా విద్యాశాఖాధికారి పి.వి.జె.రామరావు ప్రకటనలో తెలిపారు. కావున అర్హులైన అభ్యర్థులు https://cse.ap.gov.in/Aided Recruitment Notifications వెబ్సైటు లో పొందుపరచాలన్నారు. కావున అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.



కరాటే పోటీల్లో 'శ్రీఎంకె' స్కూల్ విద్యార్థులకు పతకాలు

ప్రజాశక్తి-ఉయ్యూరు : నేషనల్ ఓపెన్ కరాటే చాపింయన్ షిప్ -2024 మెగా ఈవెంట్ పోటీల్లో శ్రీఎంకె ఇంగ్లీ షుమీడియం హైస్కూల్ విద్యార్థులు పాల్గొని పతకాలు సాధించారు. గుంటూరు ఎన్టీఆ ర్ మున్సిపల్ ఇండోర్ స్టేడియంలో జరిగిన పోటీల్లో స్కూల్ నుండి 21 మంది పాల్గొన గా అందులో 8 మంది ప్రథమ బహుమతిగా బంగారు, 4గురు ద్వితీయ బహుమతి గా సిల్వర్, 9 మంది బ్రాంజి పతకాలు సాధించి ఏపీ టెక్నికల్ డైరెక్టర్ ఎస్.వెంకటే శ్వరరావు నుండి పతకాలు అందు కున్నారు. ఈసందర్భంగా పాఠశాలలో సోమవారం ఏ ర్పాటు చేసిన కార్యక్రమంలో పతకాలు సాధించిన విద్యార్థు లను పాఠశాల డైరెక్టర్ ఎంకె బాబు అభినందించారు. తమ పాఠశాల విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగా ల్లో రాణిస్తూ ప్రతిభ కనపరుస్తున్నారన్నారు. కరాటే కోచ్ రామకష్ణను అభినందించారు.

స్కిల్ డెవలప్మెంట్పై వర్క్షాప్

ప్రజాశక్తి-ఉయ్యూరు : నైపుణ్యత పెంపొందించుకోవడం ద్వారా ఉన్నత స్థాయిని అందిపుచ్చుకోవచ్చని సైకాలజిస్ట్ అండ్ న్యూరో మెంటర్ డాక్టర్ జోశ్యుల పూజిత విద్యార్థులకు సూచించారు. శ్రీజో ్యతి పాలిటెక్నికళాశాలలో సోమవారం విద్యార్థులకు నైపుణ్యత, నడవడిక పెంపొందించుకోవడం, చెడువ్యసనాలకు బానిస కాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై డిజిటల్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. ఈసందర్భంగా విద్యార్థుల సందేహాలు, ప్రశ్నలను నివత్తిచేశారు. కళాశాల చైర్మన్ సూరపనేని వెంకటరమణ, ప్రిన్సిపాల్ జన్ను శివకుమా ర్, ఏఓ పి. మురళీకష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికులకు వేతనాలు చెల్లించాలని వినతి



ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న శానిటేషన్ వర్కర్స్కు పెండింగ్లో ఉన్న ఆరు నెలల వేతనాలు వెంటనే చెల్లించేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టర్ డికె బాలాజీ ని కలసి వినతి పత్రం అందజేశారు. అనంతరం సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఓడుగు గంగాధర్ రావు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో దశాబ్ద కాలం నుండి పేదలు అతి తక్కువ వేతనాలతో పనిచేస్తున్నారని, అసలే ఇచ్చే అర కోర వేతనాలు కూడా సక్రమంగా చెల్లించకపోవడంతో కార్మికులు అనేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నరన్నారు. వీరికి దాదాపుగా ఆరు నెలలు నుండి వేతన బకాయలు పెండింగ్ లో ఉన్నాయన్నారు. సిఐటియు మచిలీపట్నం కార్యదర్శి సి హెచ్ జయరావు మాట్లాడుతూ ప్రతినెల 5వ తారీఖున వేతనాలు చెల్లించాలని, గుర్తింపు కార్డులు ఇవ్వాలని, శానిటేషన్ పరికరాలు బ్లౌజులు మాస్కులు శానిటేషన్ చీపుర్లు ప్రభుత్వం సరఫర చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కే కృష్ణవేణి, జె నాగమల్లేశ్వరిలు ఉన్నారు.

బీజామృతం తయారీ నైపుణ్యత ప్రదర్శన

ప్రజాశక్తి-ఘంటసాల : ఘంటసాలలోని ఆచార్య ఎన్.జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలోని కృషి విజ్ఞాన కేంద్రంలో సోమవారం కేవీకే సమన్వయకర్త సుధారాణి అధ్యక్షతన సస్యరక్షణ శాస్త్రవేత్త రేవతి ప్రకృతి వ్యవసాయంలో భాగంగా బీజామృతం తయారీ విధానాన్ని నైపుణ్యత ప్రదర్శన ద్వారా రైతులకు తెలియచేశారు. ఈ బీజామతం వివిధ పంటలలో తక్కువ ఖర్చుతో విత్తన శుద్ధికి, కూరగాయ మొక్కల నారు శుద్ధి కి వినియోగిం చుకోవచ్చని తద్వారా చీడ పీడలు నుండి పంటకు రక్షణ కలుగుతుందని శాస్త్రవేత్తలు తెలియ చేసారు. ఈ కార్యక్రమంలో కేవికే శాస్త్రవేత్తలు వెంకటలక్ష్మి, నవీన్, యశ్వంత్, కష్ణవేణి, ఐ సి ఆర్ పి యూనిట్ ఇన్చార్జి నాగరాజు, ఐసిఆర్పిలు శ్రీను, రవీంద్ర రైతులు పాల్గొన్నారు.



బీజామృతం తయారు చేస్తున్న దృశ్యం

పని ప్రదేశాల్లో మహిళల భద్రతకు చర్యలు : కలెక్టర్



ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : పని ప్రదేశాలలో మహిళలపై లైంగిక వేధింపుల (నివారణ, నిషేధము, పరిహారం) చట్టం-2013 అమలులోకి వచ్చిందని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ తెలిపారు. జిల్లా ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఈ చట్టంపై తగిన ప్రచారం అవగాహన కల్పించడం కోసం కలెక్టరేట్ లో ఈచట్టంలోని అంశాలపై ఏర్పాటుచేసిన డిస్ప్లే బోర్డ్ కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ చట్ట ప్రకారం కార్యాలయాలు, కర్మాగారాలు, స్వయం ఉపాధి ప్రదేశాలలో 10 మంది కంటే ఎక్కువ మహిళలు ఉన్నచోట్ల మహిళలపై లైంగిక వేధింపులు నిరోధించే అంతర్గత కమిటీలు తప్పనిసరిగా వేయాలన్నారు. ఈ విధంగా జిల్లాలో 227 సంస్థలలో అంతర్గత కమిటీలు ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఎవరైనా లైంగిక వేధింపులకు గురైన మహిళలు ఈ కమిటీల ముందు ఫిర్యాదు చేయవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ పిడి ఎస్ సువర్ణ తదితరులు పాల్గొన్నారు.



మొక్కలు నాటుతున్న వైద్యులు వంశీకృష్ణ

'ఐ లవ్ గుడివాడ'లో భాగస్వామ్యం కావాలి

ప్రజాశక్తి - గుడివాడ : గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము నాయకత్వంలో ఐ లవ్ గుడివాడ కార్యక్రమంలో అందరూ భాగ స్వామ్యం కావాలని శ్రీ రమా నర్సింగ్ హోమ్ అధినేత పొట్లూరి వంశీకృష్ణ అన్నారు. సోమవారం డాక్టర్స్ అసోసియేషన్ తరపున శ్రీ రమా నర్సింగ్ హోమ్ అధినేత డా॥ వంశీకష్ణ, డా॥ మాగంటి శ్రీనివాస్ ఆధ్వర్యంలో పచ్చదనం పరిశుభ్రత కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గుడివాడ ఏలూరు రోడ్డులోని హాస్పిటల్ ఏరియాలోని డివైడర్ మీద పూల మొక్కలు నాటే కార్యక్రమానికి మేము సైతం అని గుడివాడ ట్రాఫిక్ ఎస్ఐ పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

ప్రజాశక్తి-ఉయ్యూరు : ముదునూరుకు చెందిన ఎం. రాజ్యలక్ష్మికి వైద్యఖర్చుల నిమిత్తం రూ.10వేల ఆర్థిక సాయం టీడీపీ నాయకుడు, పీఏసీఎస్ మాజీ చైర్పర్సన్ పాలడుగు సత్యనారాయణ సోమవారం అందచేశారు. బిఫార్మసీ చదువుతున్న రాజ్యలక్ష్మి అనారోగ్యంతో బాధపడుతూ వైద్యం చేయించుకునే స్తోమతలేకకపోవడంతోపరిస్థితిని తెలుసుకున్న సత్యనారాయణ ఆమెకుటుంబ సభ్యులను కలసుకుని వైద్యఖర్చులకు ఆర్థిక సాయం అందచేశారు. మాజీ సర్పంచ్ ఎం.జ్ఞానశేఖర్, పల్లపోతు శ్రీనివాసరావు, టీడీపీ నాయకులు జితేంద్ర, సుబ్రమణ్యం, ఎస్సీ నాయకుడు కె.వెంకటేశ్వరరావు, జనసేన నాయకుడు డి. అజయ్ తదితరులు విద్యార్థిని కుటుంబ సభ్యులను కలసి పరామర్శించారు.

'సామూహిక ఎలుకల నివారణ'

ప్రజాశక్తి - వత్సవాయి : వత్సవాయి మండలంలోని 'మక్కపేట గ్రామంలో గ్రామీణ పని అనుభవ కార్యక్రమం'లో భాగంగా బాపట్ల వ్యవసాయ కళాశాల విద్యార్థులు జాతీయ సేవ పథకాన్ని నిర్వహిస్తున్నారు. మక్కపేటలో సామూహిక ఎలుకల నివారణా కార్యక్రమం నిర్వహించారు. వాటి వల్ల జరిగే నష్టాలను, నివారణ చర్యలను గ్రామ ప్రజలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాపట్ల కళాశా లలోని ఎన్‌ఎస్‌-ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ కె.శ్రీనివాసులు, గరిక పాడు కె.వి.కె.శాస్త్రవేత్త డాక్టర్ ఎన్.రాజశేఖర్, జి.శోభిత రాణి పర్య వేక్షణలో నిర్వహించారు. ఇందులో భాగంగా మక్కపేట విహెచ్ఎ సిహెచ్. దివ్య, గ్రామ మాజీ సొసైటీ అధ్యక్షుడు కొండబోలు బ్రహ్మం, కొండబోలు నాగేశ్వరరావు, బాపట్ల కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.



జగ్గయ్యపేటలో విధులు బహిష్కరించిన న్యాయవాదులు

న్యాయవాదులు విధులు బహిష్కరణ

ప్రజాశక్తి - తిరువూరు : న్యాయవాదుల సర్టిఫికెట్ ఆఫ్ ప్రాక్టీస్ రెన్యూవల్ చేసేందుకు 5 వకాలత్‌లను తప్పనిసరిగా సమర్పించాలనే నిబంధనను నిరసిస్తూ న్యాయవాదులు విధులు బహిష్కరించారు. తిరువూరులోని జూనియ ర్ సివిల్ జడ్జి కోర్టు న్యాయవాదులు బార్ అసోసి యేషన్ ఆధ్వర్యంలో విధులు బహిష్కరించారు. బార్ సియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి వాకధాని. లక్ష్మీనారాయణ, షేక్.గౌసుద్దీన్, మాకరాజు రామ్మోహన్ రాజు, మునగాల అప్పారావు, మేకల నాగేంద్రప్రసాద్, రాజవరపు. శ్రీని వాసరావు,నాగు బండి రమేష్ బాబు, దారా మాధవరావు, గోగి రెడ్డి కష్ణారెడ్డి, గడ్డం శ్రీనివాస్ రెడ్డి, అంకిరెడ్డి.అంజన్ రెడ్డి పాల్గొన్నారు. **జగ్గయ్యపేట :** జగ్గయ్యపేట బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ అన్నెపాగ సుందరరావు ఆధ్వర్యంలో సోమవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా న్యాయవాదులు మాట్లాడుతూ న్యాయవాదుల మనోభావాలతో చెలగాటమాడితే తగిన మూల్యం చెల్లించవలసి వస్తుందని హెచ్చరించారు. బత్తుల వెంకటరామయ్య, సామినేని వెంకటేశ్వరావు, గుంటక లక్ష్మి నారాయణ, ఎం ఆంజనేయులు, రావూరి ప్రసాద్, పూల నాగరాజు, బిక్షమయ్య, గాంధీ, అశోక్ పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్లేట్లు పంపిణీ

ప్రజాశక్తి - వత్సవాయి : విద్యార్థి ఇష్టంతో చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలని గ్రామ సర్పంచి వేల్పుల పద్మ కుమారి అన్నారు. ముత్తూట్ మినీ ఫైనాన్స్ పెనుగంచిప్రోలు బ్రాంచ్ వారు తుఫాన్ కాలనీ ఎంపియుపి స్కూల్ విద్యార్థులకు ప్లేట్లు పంపిణీ చేశారు. సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థి తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలనిలో ఉన్న బ్యాంకులో వారు పేద విద్యార్థులకు సహాయం చేయడం ఒక వరం లాంటిదని అన్నారు. వారిని అభినందించారు ఈ కార్యక్రమంలో పద్మకుమారి, పెనుగంచిప్రోలు మండలం ఎంఇఒ రవీంద్ర నాయక్, స్కూల్ హెచ్ఎం ప్రభావతి, ఎపి స్టేట్ హెడ్ కె.కన్నబాబు, జోనల్ మేనేజర్ నిరంజన్ కుమార్, మార్కెంగ్ మేనేజర్ వంశీ, బ్రాంచ్ మేనేజర్.ఎస్ వీరస్వామి, ఎస్ఎంసి.చైర్మన్, ఉపాధ్యాయులు జొన్నలగడ్డ గోపాలరావు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

సైకిళ్లు, గొడుగులు అందజేత

ప్రజాశక్తి - నందిగామ : లయన్స్ క్లబ్ ఆఫ్ నందిగామ, జగ్గయ్యపేట, కంచికచర్ల ఆధ్వర్యంలో ఎపి లయన్స్ సేవా యజ్ఞం కార్యక్రమం పోరంకి చిగురుపాటి మంజువాణి వరప్రసాద్ లయన్స్ సేవా భవన్లో నిర్వహించారు. లయన్ డాక్టర్ యర్రంరెడ్డి గాంధీ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వీధి వర్తకులకు 200 గొడుగులు, 10 కుట్టు మిషన్లు, పది గ్రైండర్లు, 3 ట్రై సైకిల్స్, జిల్లాలోని లయన్స్ క్లబ్బుల ద్వారా పంపిణీ చేశారు. మహిళా సాధికారికత కోసం గొళ్ళమూడి నుండి రుద్రవరం హైస్కూల్‌కు నడిచి వెళ్లే 11 మంది విద్యార్థినులకు సైకిళ్లు అందించడం జరిగిందని తెలిపారు. పూర్వ ఇంటర్నేషనల్ డైరెక్టర్, మాజీ ఎంఎల్‌సి చిగురుపాటి వరప్రసాద్ రూ.50 వేలు మూడు క్లబ్బుల సభ్యులు వితరణతో మొత్తం రూ.3.50లక్షలతో సేవా కార్యక్రమం నిర్వహించారు. పూర్వ డైరెక్టర్ చిగురుపాటి వరప్రసాద్, జిల్లా గవర్నర్ గద్దే శేషగిరి, ఇంటర్నేషనల్ డైరెక్టర్ ఎండార్సి పర్వతనేని సుభాష్ బాబు, ఏరియా లీడర్ డాక్టర్ అంబటి సుధాకర్ రెడ్డి, మల్టిపుల్ చైర్ పర్సన్ దామర్ల శాంతి జిల్లా ఉప గవర్నర్ వి.వీ.పి.ఎస్ ఆంజనేయులు, పూర్వ గవర్నర్లు జిల్లాలోని అనేక లయన్స్ క్లబ్బుల ప్రతినిధులు పాల్గొన్నారు.

ప్రిన్సిపాల్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని వినతి

ప్రజాశక్తి - వత్సవాయి : శ్రీ చైతన్య టెక్నోస్కూల్ ప్రిన్సిపాల్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ లక్ష్మీశకు ఎస్ఎఫ్ఐ నాయకులు ఫిర్యాదు చేశారు. పెనుగంచిప్రోలు గ్రామంలోని శ్రీ చైతన్య స్కూల్ ప్రిన్సిపల్ పూర్ణచంద్రరావు తొమ్మిదో తరగతి చదువుతున్న విద్యార్థులపై చక్కకర్రతో విపరీతంగా కొట్టడంతో జి.ఉమారాణి అనే విద్యార్థిని నరాలపై బలంగా తగలడంతో హాస్పిటల్‌లో వైద్యం చేయించుకోవాల్సి వచ్చిందని తెలిపారు. గతంలో కుడా ఇలాంటి ఘటనలు పాఠశాలలో అనేకం జరిగాయనీ విద్యార్థులు, తల్లిదండ్రులు చెబుతున్నారని అన్నారు. పాఠశాలలో ఇంత జరిగినా ఎంఇఒ, డివైఇఒ ఇప్పటివరకు స్పందించలేదనీ అన్నారు. డిఇఒ, విద్యాశాఖ అధికారులు వెంటనే స్పందించి ఈ ఘటనపై విచారణ జరిపి శ్రీ చైతన్య స్కూల్ యాజమాన్యంపై కఠిన


కలెక్టర్‌కు ఫిర్యాదుచేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.

5 నెలల పెండింగ్ జీతాలు విడుదల చేయాలి

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న శానిటేషన్ ఆయాలు, నైట్ వాచ్‌మెన్‌లకు 5 నెలల పెండింగ్ జీతాలు తక్షణమే విడుదల చేయాలని ఇబ్రహీంపట్నం ఎంఇఒ సిహెచ్.పుష్పలత, ఎంఇఒ -2, పి.రత్నశ్యామ్ బాబుకి ప్రభుత్వ పాఠశాలల ఆయాలు సిఐటియు బృందం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు ఇబ్రహీంపట్నం మండల కార్యదర్శి ఎం.మహేష్, మండల ఉపాధ్యక్షులు కుంచం రాజేశ్వరి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల ఉపాధ్యక్షురాలు కుంచం రాజేశ్వరి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జిఒ 413 ద్వారా విడుదల చేసిన 600 కోట్ల నిధులు ప్రభుత్వ స్కూల్ ఆయాలు అండ్ నైట్ వాచ్‌మెన్‌ల బ్యాంకు అకౌంట్లో తక్షణమే జమ చేయాలని, ప్రతి నెలా 5వ తేదీ లోపు జీతాలు చెల్లించాలని, పని భద్రత కల్పించాలని, జీతాలు పెంచాలని, పిఎఫ్, ఇఎస్ఐ, ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని, గుర్తింపు కార్డులు ఇవ్వాలని కోరారు. శానిటేషన్ పరికరాలు (బ్లౌజులు, మాస్కు, శానిటేషన్ సామాగ్రి, చీపుర్లు, ఫినాయిల్ ప్రభుత్వమే సరఫరా చేయాలని, అతి తక్కువ జీతం తీసుకుంటూ ప్రభుత్వ


వినతిపత్రం ఇస్తున్న దృశ్యం

పాఠశాలల్లో శానిటేషన్ చేస్తున్న ఆయాలకు 4 నెలలు, 5 నెలలు జీతాలు పడక తీవ్ర ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం ప్రభుత్వ స్కూల్ శానిటేషన్ ఆయాల వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ప్రెసిడెంట్ పి.సుజాత, సెక్రటరీ ఎస్.వెంకట రమణ, జాయింట్ సెక్రటరీ ఎల్.ఈశ్వరమ్మ, ముత్యాల లక్ష్మీ, ఉపాధ్యక్షులు సిహెచ్.నయోమి, టి.అప్పమ్మ కమిటీ సభ్యులు యాదాల మణి, పి.తిరుపతమ్మ, బి.వర్ధిని, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ హామీ అమలు చేయాలి

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : 2024 జనవరి మాసంలో రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ కార్మికులు నిర్వహించిన సమ్మె సందర్భంగా ప్రభుత్వ మంత్రివర్గ ప్రతినిధులకు జెఎసి నాయకులు మధ్య జరిగిన చర్చలో అంగీకరించి మినిట్స్‌లో పేర్కొన్న హామీలు సంవత్సరం గడుస్తున్న అమలకు నోచుకోకపోవడం దారుణమని ఈ కూటమి ప్రభుత్వమైన ఆ హామీలతో పాటు దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టి మున్సిపల్ కార్మికులకు న్యాయం చేకూర్చాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎఐటియుసి సీనియర్ నాయకులు సిహెచ్.కోటేశ్వరరావు డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా సోమవారం జరుగుతున్న ఉద్యమాల్లో భాగంగా కొండపల్లి మున్సిపల్ కార్మికులు నిర్వహించిన ధర్నా కార్యక్రమానికి ముఖ్య అతిథులు హాజరైన సిహెచ్.కోటేశ్వర రావు మున్సిపల్ కార్మికుల సమస్యలపై మాట్లాడారు. కొండపల్లి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి టి నరసింహారావు స్థానికంగా కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై మాట్లాడుతూ వాటి పరిష్కారానికి సమైక్యంగా ఉద్యమించాలని అన్నారు. యూనియన్ అధ్యక్షులు టి.సుబ్బారావు ఉపాధ్యక్షులు నిమ్మగడ్డ జోజి నాయకులు మానుపాటి గోపి జి.మధుసూదన్‌రావు తిరుపతిరావు, దుర్గారావు, రమణ లాలమ్మ నాగమణి పాల్గొన్నారు.

ఉర్దూ స్కూల్ అసిస్టెంట్ పోస్ట్‌ను మంజూరు చేయాలి

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలికలు) కొండపల్లిలో పాఠశాలలో ఉర్దూ మొదటి భాషా బోధించేందుకు స్కూల్ అసిస్టెంట్ పోస్టును మంజూరు చేసేందుకు కృషి చేయాలని కోరుతూ పాఠశాల పేరెంట్ కమిటీ చైర్ పర్సన్ బాజీ బి, సభ్యులు, తల్లిదండ్రులు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పద్మలతకు సోమవారం వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలికలు)లో ముస్లిం మైనార్టీ విద్యార్థులు ఉర్దూ మొదటి భాషకు దూరం అవుతున్నారన్నారు. విద్యార్థులు ప్రాథమిక విద్యా సమీపంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఉర్దూ కొండపల్లిలో ఒకటి నుండి 5వ తరగతి వరకు ప్రథమ భాష ఉర్దూ ఎంచుకొని ప్రాథమిక విద్యను పూర్తి చేస్తున్నారు. అనంతరం ఆరో తరగతి నుండి వీరికి సమీపంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలికలు) కొండపల్లిలో ఉర్దూ ప్రథమ భాష బోధించేందుకు ఉర్దూ స్కూల్ అసిస్టెంట్ ఉపాధ్యాయు పోస్టులేనందున ముస్లిం మైనార్టీ విద్యార్థులు ఉర్దూ భాషకు దూరం అవుతున్నారు. కొండపల్లి పరిసర


వినతిపత్రం ఇస్తున్న తల్లిదండ్రులు

గ్రామంలోని విద్యార్థుల తల్లిదండ్రులు ఉర్దూ భాష ప్రేమికులు, ప్రధానోపాధ్యాయునికి వినతిపత్రం అందించి ఉర్దూ ప్రథమ భాషకు స్కూల్ అసిస్టెంట్ పోస్టును మంజూరు చేయవలసిందిగా కోరారు. ప్రధానోపాధ్యాయులు వారు స్పందిస్తూ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి విద్యార్థులకు తగు న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలికలు కొండపల్లి పేరెంట్ కమిటీ చైర్పర్సన్ ఆయన బాజీ బి, షేక్ షేహనాజ్, హసీనా, ముంతాజ్, జరీనా తదితర గ్రామస్తులు విద్యార్థుల తల్లిదండ్రులు, పేరెంట్స్ కమిటీ సభ్యులు, పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ చట్టానికి లోబడాలి : జడ్జి

ప్రజాశక్తి - నందిగామ : బాధిత కక్షదారులు చట్టానికి లోబడి నడుచుకోవాలని సీనియర్ సివిల్ జడ్జి పి.లక్ష్మీరాజ్యం పేర్కొన్నారు. సోమవారం నందిగామ సబ్ కోర్ట్‌లో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నంద్రు బాబు విద్యాసాగర్ అధ్యక్షతన న్యాయవాదులకు శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ కక్షిదారులకు ఉన్న సమస్యలను ఏ విధంగా పరిష్కరించుకోవాలో చెప్పారు. న్యాయవాదులు బాధితులకు అండగా ఉండి న్యాయం చేయాలన్నారు. ఇరు వర్గాలకు అనుసంధాన కర్తగా ఉండి బాధితులకు న్యాయం చేసేలా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు ఎస్‌కె కరిముల్లా, నారాయణరావు, మట్టా ప్రసాద్, బొందలపాటి రామకష్ణ, జెట్టి కృష్ణ, తారా సింగ్, రామారావు, మౌలేశ్వరావు, పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.

చిల్లకల్లు పోలీస్ స్టేషన్లో వార్షిక తనిఖీ

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: మండలం చిల్లకల్లు పోలీస్ స్టేషన్ ను వార్షిక తనిఖీల భాగంగా నందిగామ ఏసిపి తిలక్ సందర్శించారు ఈ సందర్భంగా కేసులు వివరాలు అడిగి తెలుసుకున్నారు. కేసులు సంబంధించిన ఫైళ్లను ఎసిపి తిలక్ తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట సిఐ వెంకటేశ్వరరావు, చిల్లకల్లు ఎస్సై టి సూర్య శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.

బహిరంగ వేలం

ప్రజాశక్తి - జగ్గయపేట : మండలంలోని తిరుమలగిరి గ్రామంలో గల శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో సోమవారం ఉదయం 11 గంటలకు లైసెన్సు హక్కులకు బహిరంగ వేలం పాట నిర్వహించారు. 1. భక్తులు సమర్పించు కొబ్బరిచిప్పలు పోగు చేసుకునే హక్కు లైసెన్సు - ఇమ్మడి వెంకటేశ్వరరావు - రూ.3.30 లక్షలు, భక్తుల ఫొటోలు తీసుకొనే హక్కు లైసెన్సుకు - జాగు రోషన్ కార్తీక్ - రూ.70వేలు, కొండ కింద సత్రం వద్ద టెంట్ హౌస్ సామాగ్రి అద్దెకు ఇచ్చుకునే లైసెన్సు - ఎం బ్రహ్మం - 91వేలు పై మూడు లైసెన్సుల ద్వారా రూ.4,91,000 ఆదాయం చేకూరింది. ఇది గత సంవత్సరం కంటే రూ.30వేలు అధికం. మిగిలిన లైసెన్సు హక్కులకు డిపాజిట్లు రానందున వాయిదా వేశారని, ఇక నుంచి దేవస్థానంలో పవిత్రోత్సవాలు జరుగుతాయని ఆలయ సహాయకమిషనర్, కార్యనిర్వ హణాధికారి ఎం.కె.టి.ఎన్. వరప్రసాద్ తెలిపారు.

రహదారులకు మరమ్మతులు చేయాలి

ప్రజాశక్తి - తిరువూరు : తిరువూరు పట్టణ పరిధిలో గోతులతో ఉన్న రహదారులకు మరమ్మత్తుల చేయించి ప్రజల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా చూడాలని సిపిఎం నాయకులు కార్యకర్తలు సోమవారం నగర పంచాయతీ కార్యాలయంలో కమిషనర్ లోవరాజుకు చైర్పర్సన్ గత్తం కస్తూరిబాయికి వినతిపత్రం అందజేశారు. రాజస్థాన్ టీ సెంటర్లో సిసి రోడ్డుపై గోతులు ఉండటంతో అటువైపు వెళ్లే వాహనదారులు సైతం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని నాయకులు కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. జై బావి సెంటర్ వద్ద, పాత తిరువూరు పొలిమేర సెంటర్లో ఇదే పరిస్థితి నెలకొందని తెలిపారు. అనంతరం ఆర్అండ్‌బి జెఇకి కూడా వినతిపత్రం అందజేశారు. సిపిఎం సీనియర్ నాయకులు గుళ్లపల్లి వెంకటరత్నం, నూకల సత్య నారాయణ ఎస్‌వి.భద్రం, బి.వెంకటేశ్వర రావు, పాల్గొన్నారు.

దళితులకు పట్టాలివ్వాలి

ప్రజాశక్తి - ఎ.కొండూరు : ఎ.కొండూరు మండలంలోని పాతకొండూరు పెద్ద బీడులో సాగు చేసుకుంటున్న దళితులకు పట్టాలిచ్చి ఆన్‌లైన్‌లో ఎక్కించాలని సిపిఎం ఆధ్వర్యంలో దళితులు సోమవారం తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేశారు. ఈ నెల 7న జరిగిన రెవెన్యూ సదస్సులో వినతిపత్రం ఇచ్చినప్పటికీ ఫలితం లేకపోవడంతో ధర్నా చేయాల్సి వచ్చిందని సిపిఎం మండల కార్యదర్శి పానెం ఆనందరావు తెలిపారు. దీంతో తహశీల్దార్ విచారం జరిపి ఆన్‌లైన్ చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు జెట్టి వెంకటేశ్వరావు, వెంపాటి వెంక టేశ్వరావు పాల్గొన్నారు.


ధర్నా నిర్వహిస్తున్న దళితులు



బందరులో కేకు కట్ చేస్తున్న నాయకులు

సోనియాగాంధీ జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి మచిలీపట్నం రూరల్ : యూపీఏ చైర్ పర్సన్, రాజ్యసభ సభ్యురాలు సోనియా గాంధీ 78వ జన్మదిన వేడుకలు కష్ణా జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం పట్టాభి భవనంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మచిలీపట్నం అసెంబ్లీ నియోజకవర్గ కోఆర్డినేటర్ అబ్దుల్ మతీన్ కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. పిసిసి సభ్యులు కోకా ఫణి భూషణ్, మట్ట దత్తుడు, చిలుకోటి ప్రసాద్, సయ్యద్ నూరుద్దీన్, సయ్యద్ రహమతున్నిసా తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-అవనిగడ్డ :** జాతీయ కాంగ్రెస్ పార్టీ నాయకు రాలు సోనియాగాంధీ జన్మదిన వేడుకలు అవనిగడ్డలో ఘనంగా నిర్వహించారు. ఆ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త అందే శ్రీరామమూర్తి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, మండల పార్టీ అధ్యక్షులు పాల్గొన్నారు.



హామీల అమలులో ప్రభుత్వం విఫలం : కైలే

ప్రజాశక్తి-పమిడిముక్కల : హామీల అమలులో కూటమి ప్రభుత్వం విఫలమైందని పామర్రు మాజీ ఎమ్మెల్యే, వైయస్సార్ పార్టీ అధికార ప్రతినిధి కైలే అనిల్ కుమార్ అన్నారు. సోమవారం పమిడిముక్కల మండలంలోని తాడంకి గ్రామంలో జడ్పిటిసి ఏనుగు వెంకటరమణ కుమారి గహంలో ఏర్పాటు చేసిన వైఎస్ఆర్ పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. వైయస్ జగన్మోహన్‌రెడ్డి హయాంలో అనేక పథకాలు అమలయ్యాయన్నారు. కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన హామీలు అమలు చేయకపోగా ఉన్న సంక్షేమ పథకాలు రద్దు చేస్తున్నారని దుయ్యబట్టారు. వైసిపి కార్యకర్తలు సమన్వయంతో ఉండి పార్టీఅభివృద్ధికి కషి చేయాలని అన్నారు. పేదలను ఆదుకోవడంలో వైసిపి ముందుంటుందని కొడమంచిలి మహేష్ అన్నారు. త్వరలో మండల కమిటీ సమావేశాలు ఏర్పాటు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో యలమంచిలి గణేష్, గంజాల సీతారామయ్య, రాము, పాతూరు చంద్రపాల్, మన్నె కిషోర్, శ్రీనివాసరావు, అక్కినేని సతీష్, ముళ్ళపూడి నాగార్జున, బొల్లా రాంబాబు, గురువింద పల్లి వంశీ తదితరులు పాల్గొన్నారు.

ప్రజానాట్యమండలి అభివృద్ధికి 'తోట' విశేష కృషి

- నరసింహారావు సంస్మరణ సభలో వక్తలు

ప్రజాశక్తి-గన్నవరం : ప్రజా ఉద్యమాలలో పనిచేస్తూ బహుముఖ పోరాటాలకు నేతత్వం వహించి అమరులైన తోట నరసింహారావుకు ప్రజా పోరాటాల కొనసాగింపే సరైన నివాళి అని ప్రజానాట్యమండలి జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ కాసిం తెలిపారు. సిపిఎంతో పాటు ప్రజానాట్యమండలి అభివద్ధిలో విశేష కషి చేసిన నరసింహారావు ఆశయ సాధనకు పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. గన్నవరం మండలం సావరగూడెంకు చెందిన సిపిఎం నాయకులు, ప్రజానాట్యమండలి నేత తోట నరసింహారావు సంస్మరణ సభ ఆదివారం రాత్రి రామినేని రవిబాబు అధ్యక్షతన జరిగింది. కాసిం మాట్లాడుతూ తోట కుటుంబం మూడు తరాల నుంచి కమ్యూనిస్టు (మార్క్సిస్ట్) పార్టీలో పనిచేస్తూ వచ్చారన్నారు. పేద, కార్మిక, ప్రజా కళ ఉద్యమాల్లో ఎంతో నిబద్ధతతో పని చేశారన్నారు. పార్టీ శ్రేణులను ప్రజా పోరాటాలకు సన్నద్ధం చేసేవారని తెలిపారు. ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు కొండల బాబు మాట్లాడుతూ ప్రజా కళల ద్వారా ఉద్యమాలను బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. కళలతో ప్రజా సమస్యలను పాలకుల దష్టికి తీసుకువెళ్లడంలో తోట కీలకపాత్ర పోషించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కళ్ళం వెంకటేశ్వరరావు, విశ్రాంత



నాటకాలు వేస్తున్న కళాకారులు

అధ్యాపకులు డాక్టర్ మద్దుకూరి విజయ్ కుమార్, ప్రజా నాట్యమండలి నాయకులు, సిపిఎం నాయకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు. తొలుత తోట చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

అలరించిన సాంస్కతిక ప్రదర్శనలు : తోట నరసింహారావు సంస్కరణ సందర్భంగా ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో గ్రామంలో నిర్వహించిన సాంస్కతిక ప్రదర్శనలు, వీధినాటికలు విశేషంగా అలరించాయి. మహిళల కోలాటం,కళాకారుల చెక్కభజన, ఏకపాత్రాభినయం వంటివి విశేషంగా అలరించాయి. రాయబారం, బాలనాగమ్మ, హరిచంద్ర కాటి సీన్ ప్రదర్శనలు జనానికి కనుల విందు చేశాయి. ప్రజా కళాకారులు కళా రూపాలను రక్తి కట్టించారు.

పాఠశాలకు కంప్యూటర్ బహూకరణ

ప్రజాశక్తి-కోడూరు : కోడూరు మండల పరిధిలోని బడేవారిపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు గ్రామానికి చెందిన ప్రముఖ రియల్ ఎస్టేట్ వ్యాపారవేత్త బడే వీర వెంకటరావు, నాగమణి దంపతుల కుమా రుడు, కుమార్తె అమెరికాలో చదివే బద్రీనాథ్, నిహారిక లు 30,000 రూపాయల విలువ చేసే కంప్యూటర్, ప్రింటర్ లను పాఠశాలకు అందజేశారు. వీర వెంకట రావు అన్న బడే వీరాంజనేయ స్వామి జ్ఞాపకార్థం వీటిని అందజేసినట్లు దాత వెంకటరావు తెలిపారు. ఈ సందర్భంగా బడే వెంకటరావు మాట్లాడుతూ బడేవారిపాలెం పాఠశాలలో 2025 మార్చిలో జరిగే పదో తరగతిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి మొదటి, ద్వితీయ తతీయ స్థానాల సాధించిన వారికి పదివేలు, ఐదు వేలు, నాలుగు వేల రూపాయల నగదు పారితోషికం అందిస్తానన్నారు. అదేవిధంగా మొదటి స్థానం సాధించే విద్యార్థిగా 5000 అందజేస్తానని మండల జనసేన ఉపాధ్యక్షులు తోట సోమశేఖర రావు ప్రకటించారు. ఈ సందర్భంగా దాతలను మండల విద్యాశాఖ అధికారులు టివిఎం రాందాస్, వి శ్రీనివాసరావు లు అభినందించి సన్మానించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ధోనే రాధాకృష్ణ, మండల జనసేన పార్టీ అధ్యక్షులు మరే గంగయ్య పాల్గొన్నారు.

ప్రాథమిక పాఠశాల భవనం ప్రారంభం

ప్రజాశక్తి-పమిడిముక్కల : పమిడిముక్కల మండలంలోని కృష్ణాపురం శివారు ముసలినాయిపాలెంలో 24 లక్షల రూపాయలతో నిర్మించిన ప్రాథమిక పాఠశాలను ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా సోమవారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో విద్యాభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాస్, మండల జడ్పిటిసి ఏనుగు వెంకటరమణ కుమారి, కష్ణాపురం గ్రామ సర్పంచ్ వీరంకి బలుసులమ్మ, ఎంపిటిసి గంజాల సీతారామయ్య, తెలుగుదేశం పార్టీ నాయకులు రాజులపాటి శ్రీనివాసరావు, లింగమనేని బాబురావు, సుబ్రహ్మణ్యం, మంటాడ వీర రాఘవులు,



పాఠశాల ప్రారంభిస్తున్న ఎంఎల్ఎ వర్ల కుమార్ రాజా

నారాయణ మండల అభివద్ధి అధికారి డి వెంకటేశ్వరరావు, గ్రామ కార్యదర్శి లక్ష్మి పాల్గొన్నారు

ఇసుక అక్రమ రవాణా అరికట్టాలని వినతి

ప్రజాశక్తి-చల్లపల్లి : కృష్ణా నది పరివాహక ప్రాంతమైన చల్లపల్లి మండలం ఆముదారలంకలో కృష్ణా నది రేవు నుండి జరుగుతున్న ఇసుక అక్రమ రవాణా అరికట్టాలని ఎస్సీ కాలనీవాసులు కోరుతున్నారు. ఇసుక అక్రమ రవాణా వలన కాలనీలో రోడ్లు అధ్వానంగా తయారవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అతివేగంతో వెళుతున్న ఇసుక ట్రాక్టర్లను చూసి పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు భయపడుతున్నారని అన్నారు. ఎస్సీ కాలనీలో రోడ్లు కిరువైపులా ఉన్న ఇళ్లలోని ప్రజలు బయటకు వచ్చిన క్షణంలో ట్రాక్టర్ల వల్ల ప్రమాదం జరిగే అవకాశం ఉందని భయపడుతున్నారన్నారు. ట్రాక్టర్ నడిపే వ్యక్తులు బాధ్యతరహితంగా వాహనాలు నడుపుతున్నారని విమర్శిస్తున్నారు. వాహనదారులకు లైసెన్స్ ఉన్నది లేనిది కూడా అర్థం కావటం లేదని అన్నారు. లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపితే జరగరానిది ఏదైనా జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారు అని ప్రశ్నిస్తున్నారు. కష్ణానది నుండి జరుగుతున్న అక్రమ ఇసుక రవాణాపై అధికారులకు ఎన్ని మార్లు అర్జీలు సమర్పించినా చర్యలు తీసుకోవడం లేదన్నారు. మండలంలోని నరకుదురు, నిమ్మగడ్డ రేవులలో ఇసుక అక్రమ రవాణా నిషేధించిన అధికారులు అదే మండలంలోని అముదార్లంక నది నుండి జరుగుతున్న ఇసుక అక్రమ రవాణా ఎందుకు అరికట్టటంలేదని ప్రశ్నిస్తున్నారు. సోమవారం ఇసుక అక్రమ రవాణా నిషేధం కోరుతూ అర్జీ సమర్పించేందుకు తాసిల్దార్ కార్యాలయానికి రాగా అర్జీ తీసుకునేందుకు తహసీల్దార్ తిరస్కరించినట్లు ఆముదాలంకకు చెందిన కె.ఇమ్మానుయేలు, కె.అమతరావు, జి.రమేష్,కె.సుందర్ కుమార్ తెలిపారు.



ఇసుక ట్రాక్టర్లు తిరుగుతుండడంతో ఛిద్రమైన రోడ్డు



ఉపాధ్యాయుడిపై దాడి అమానుషం

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : అన్నమయ్య జిల్లా రాయచోటి ఉర్దూ పాఠశాలలో విద్యార్థుల దాడి వల్ల ఏజాజ్ అహ్మద్ అనే ఉపాధ్యాయుడు మరణించడం బాధ కరం అని ఫ్యాప్టో కష్ణా జిల్లా శాఖ నాయకులు పేర్కొన్నారు. ఫ్యాప్టో రాష్ట్ర సంఘం పిలుపు మేరకు ఫ్యాప్టో కష్ణా జిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ బాలాజీ కలసి వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ పాఠశాల పరిసర ప్రాంతాలలో గుట్కా, గంజాయి వంటి మాదకద్రవ్యాల వాడకం నియంత్రించాలని డిమాండ్ చేశారు. మత్తు పదార్థాల వల్ల విద్యార్థులలో రానురాను నైతిక విలువలు మరియు భయ భక్తులు తగ్గిపోతున్నాయని , దీనివల్ల విద్యార్థులు విద్య లో వెనుక బడటమే గాక ఉపాధ్యాయులపై తిరగబడటం జరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. మరణించిన ఉపాధ్యాయుని కుటుంబంనకు న్యాయం చేయాలనీ, ప్రభుత్వ పాఠశాలలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల రక్షణకు తగు చర్యలు తీసుకోవలని డిమాండ్ చేశారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో జిల్లా ఫ్యాప్టో చైర్మన్ బి. లంకేష్ సెక్రటరీ జనరల్ డి అశోక్ కుమార్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎం బి రాజేంద్ర ప్రసాద్,కె ఏ ఉమా మహేశ్వర రావు, జిల్లా కార్యవర్గ సభ్యులు ఏ. సుబ్రహ్మణ్యం, టి.సూరిబాబు పాల్గొన్నారు.

విద్యుత్ సర్దుబాటు ఛార్జీలను ఉపసంహరించుకోవాలి : సిపిఎం



మాట్లాడుతున్న నరసింహారావు

ప్రజాశక్తి-అవనిగడ్డ : ప్రభుత్వం విద్యుత్ ఛార్జీలను పెంచబోమని అధికారంలోకి వచ్చిన ఆరునెలల్లోనే తిరిగి విద్యుత్ ఛార్జీలు పెంచేందుకు సమాయత్తం అవుతున్నందున ప్రజలపై పెనుభారం మోపే విద్యుత్ సర్దుబాటు ఛార్జీలను తక్షణమే ఉపసంహరించుకోవాలని సిపిఎం అవనిగడ్డ శాఖ కమిటీ తీర్మానించింది. ఆదివారం అవనిగడ్డలో కెయు గగారీన్ అధ్యక్షతన శాఖ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పలు తీర్మానాలు చేశారు. అవనిగడ్డలో డ్రైనేజీ సమస్య శాశ్వతంగా పరిష్కరించాలని, ప్రతి ఇంటికీ సురక్షితమైన తాగునీరు అందించాలని, ముఖ్యంగా 9వ వార్డులో ఉన్న డంపింగ్ యార్డు తక్షణం తొలగించాలని, జగనన్న కాలనీల్లో మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈనెల 15,16,17 చల్లపల్లిలో జరిగే జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని తీర్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వై. నరసింహారావు, శీలం నారాయణరావు పాల్గొనగా నూతన శాఖ కార్యదర్శి గొరిపర్తి శ్రీనివాసరావు, సభ్యులుగా దనాల అనసూయ, కెయు గగారీన్ లను ఎన్నుకున్నారు.

ప్రభుత్వ శాఖల ప్రగతిపై సమీక్ష

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : జిల్లాలోని వివిధ ప్రభుత్వ శాఖలకు సంబంధించిన ప్రగతిపై సోమవారం నగరంలోని జిల్లా పరిషత్ సమావేశపు మందిరంలో జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మతో కలసి శాఖల వారీగా సమీక్షించారు. రాష్ట్ర సచివాలయంలో ఈ నెల 11, 12 తేదీలలో ప్రభుత్వం కలెక్టర్ల సదస్సు నిర్వహించనున్న నేపథ్యంలో జిల్లాలోని ప్రగతిని ప్రభుత్వానికి వివరించేందుకు వ్యవసాయ అనుబంధ రంగాలు, గహనిర్మాణం, సాంఘిక, గిరిజన, బీసీ, మైనారిటీ, మహిళా శిశు సంక్షేమం, ఎక్సైజ్, మైన్స్, అటవీ, మత్స్య, పశు సంవర్ధక, విద్య, వైద్య ఆరోగ్య, పంచాయతీ రాజ్, రహదారులు భవనాలు, గ్రామీణ నీటిపారుదల, జలవనరులు తదితర శాఖల ప్రగతిపై సమీక్షించారు. ఆయా శాఖలకు సంబంధించిన నివేదికను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ రూపంలో అందించాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో ఇన్చార్జి డిఆర్ఓ కె ఆర్ ఆర్ సి ఎస్ డి సి శ్రీదేవి, జడ్పీ సీఈవో కన్నమనాయుడు, డిప్యూటీ సీఈవో ఆనంద్ కుమార్ వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

స్విమ్మింగ్‌లో కాకతీయ విద్యార్థి ప్రతిభ

ప్రజాశక్తి - నందిగామ : రాష్ట్రస్థాయి స్విమ్మింగ్ పోటీలలో కాకతీయ సిబిఎస్ఇ సిమ్మింగ్ అకాడమి విద్యార్థి ద్వితీయ స్థానం విజేతగా రెండు వెండి పతకాలు సాధించాడు. ఈ నెల 7,8 వ తేదీలలో విశాఖపట్నం ఆర్కే బీచ్ మున్సిపల్ స్విమ్మింగ్ పూల్‌లో సబ్-జూనియర్, జూనియర్ రాష్ట్రస్థాయి స్విమ్మింగ్ పోటీలను నిర్వహించారు. ఈ పోటీలను (ఎస్ఎఫ్ఐ)సిమ్మింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా వారు నిర్వహించారు. రాష్ట్ర స్థాయి పోటీలకు నందిగామ నుండి ఇద్దరు విద్యార్థులు పాల్గొన్నారు. గ్రూప్ 2 విభాగంలో ఎస్.కీర్తన్ కాకతీయ విద్యార్థి ద్వితీయ స్థానం మెడల్స్ అందుకున్నారు. స్విమ్మింగ్ పోటీ విభాగాల్లో బ్యాక్ స్ట్రోక్ 100 మీటర్ల విభాగంలో ద్వితీయ స్థానం సాదించాడు. బ్యాక్ స్ట్రోక్ 50మీటర్ల విభాగంలో ద్వితీయ స్థానం సాధించాడు. రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొన్న విద్యార్థులకు విజేతగా నిలిచిన విద్యార్థి కీర్తన్‌ని కాకతీయ విద్యాసంస్థల చైర్మన్ కాపా


కీర్తన్‌ను అభినందిస్తున్న దృశ్యం

రవీంద్రనాథ్, భారతి, కాకతీయ డైరెక్టర్ కాపా కార్తికేయ, సుష్మా, ప్రిన్సిపల్ సత్యమూర్తి, ఉపాధ్యాయులు, స్విమ్మింగ్ కోచ్ గోపీచంద్ బహుమతులు గెలిచిన వారిని అభినందించారు.

కరాటే కుంగ్‌ఫూలో నందిగామ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - నందిగామ : కరాటే కుంగ్ ఫూ పోటీల్లో నందిగామ విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. చిలకలూరిపేట పద్మావతీ ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో డాక్టర్. బి.ఆర్. అంబేద్కర్ మెమో రియల్


ప్రతిభ కనబరిచిన విద్యార్థులు

నేషనల్ లెవెల్ కుంగ్ ఫు అండ్ కరాటే ఛాంపియన్ షిప్ 2024 నిర్వహించిన టోర్నమెంటులో నందిగామకు చెందిన, నివాస్ స్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. సీనియర్ కటాస్ విభాగంలో వల్లపుదాసు జయపాల్ ప్రథమ, బంగారు పథకం, తక్కెడ యశ్వంత్ ప్రథమ స్థానంలో నిలిచారు. బాలికల విభాగంలో వల్లపుదాసు సుకీర్తి ప్రథమ, కర్రీ దుర్గా విజయలక్ష్మి, ప్రథమ, కొండ నాగవెంకటసాయి జ్యోతి ప్రథమ బంగారు పథకాలను కైవశం చేసుకున్నారు. విద్యార్థులు 7వ తరగతి చదువుతున్నారు. మరియ నివాస్ స్కూల్ ప్రిన్సిపాల్. సిస్టర్ .పి.మాధురి, కరస్పాండెంట్. సిస్టర్ గీతా మ్యాత్యా, కోచ్, మాస్టర్ అండ్ ఎగ్జామినర్ డి.నరసింహారావు (బ్లాక్ బెల్ట్ 7వ డాన్)ఈచిన్నారులను అభినందించారు.

వ్యాసరచనలో పి.బి.సిద్ధార్థ విద్యార్థులకు బహుమతులు

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : సత్యసాయి సేవాసంస్థలు ఇటీవల నగరస్థాయిలో నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో విజయవాడలోని పర్వతనేని బ్రహ్మయ్య సిద్ధార్థ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల విద్యార్థులు విజేతలుగా నిలిచారు. నగర స్థాయిలో తెలుగు వ్యాసరచనలో ప్రథమ బహుమతి సాధించిన డిగ్రీ విద్యార్థిని ఎలిజబెత్ రాణి, ఆంగ్ల వ్యాసరచనలో ద్వితీయ బహుమతి గెలుచుకున్న డిగ్రీ విద్యార్థిని మోహనను ఈ సందర్భంగా సోమవారం సాయంత్రం జరిగిన కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మేకా రమేష్, డైరెక్టర్ వేమూరి బాబూరావు అభినందించారు. తెలుగు విభాగాధిపతి డాక్టర్ నందనవనం శివకుమార్, ఆంగ్ల విభాగాధిపతి డాక్టర్ జి.శ్రీలత, లిటరరీ కమిటీ అధ్యక్షురాలు డాక్టర్ శాంతకుమారి, అసిస్టెంట్ ప్రొఫెసర్లు డాక్టర్ సశ్రీ, డాక్టర్ నీరజ విద్యార్థులను అభినందించారు.

మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్‌గా మౌలానా ముస్తాక్ ప్రమాణ స్వీకారం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్‌గా మౌలానా ముస్తాక్ అహ్మద్ సోమవారం విజయవాడ తుమ్మలపల్లి క్షేత్రయ్య వారి కళాక్షేత్రం నందు అట్టహాసంగా ప్రమాణస్వీకారం మహోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనమండలి చైర్మన్ అహ్మద్ షరీఫ్, శాసనసభ్యులు గద్దె రామ్మోహన్‌రావు, నక్క ఆనంద్ బాబు, టిడిపి అగ్ర నాయకులు, రాష్ట్ర వ్యాప్త మైనారిటీ నాయకులు, కార్యకర్తలు, భారీ ఎత్తున పాల్గొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా మైనారిటీలు టిడిపికి అండగా నిలబడి గతంలో ఎన్నడూ లేని విధంగా భారీ మెజారిటీని కట్టబెట్టారని ముస్తాక్ అహ్మద్ అన్నారు. గత ప్రభుత్వ హయాంలో అనేక సవాళ్లను అనేక కేసులను ఎదుర్కొని ధైర్యంగా నిలబడిన ప్రతి కార్యకర్తకు న్యాయం చేసిన ఘనత టిడిపి అధినేత చంద్రబాబుకే సొంతం అని తెలిపారు. మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ అభివృద్ధికి, తద్వారా రాష్ట్రవ్యాప్తంగా వెనుకబాటుతనానికి గురైన మైనార్టీలను గుర్తించి వారిని ఆర్థికపరంగా విద్యాపరంగా ఎదుగుదల కొరకు తమ వంతు పూర్తి కృషి చేస్తానని తెలిపారు.


ప్రమాణ స్వీకారం చేస్తున్న ముస్తాక్

విఒఎల సమస్యలపై కలెక్టర్‌కు వినతి


కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

ప్రజాశక్తి - విజయవాడ : జిల్లా వెలుగు యానిమేటర్స్ (విఒఎ) ఉద్యోగుల సంఘం, సిఐటియు ఆధ్వర్యంలో డ్వాక్రా విఒఎల సమస్యలను పరిష్కరించాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎ.వెంకటేశ్వరరావు, యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు ఎ.కమల కోరారు. ఈ మేరకు వారు సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం సందర్భంగా సోమవారం జిల్లా కలెక్టర్ లక్ష్మీశను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు, కమల మాట్లాడుతూ వెలుగు డిపార్ట్‌మెంట్ (డిఆర్‌డిఎ)లో పనిచేస్తున్న డ్వాక్రా విఒఎలకు మూడు సంవత్సరాల కాల పరిమితి సర్క్యులర్ వారి మెడకు ఉరి తాడులా మారిందన్నారు. దీనివల్ల అనేక సంవత్సరాలుగా పని చేస్తూ ఇదే ఉపాధిగా చేసుకుని జీవనం కొనసాగిస్తున్నారని, డ్వాక్రా సంఘాల్లో ఉన్న, పేద మహిళలను కూడగట్టడంలో, బ్యాంకుల లావాదేవీల్లో, ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయడంలో, పేద మహిళలను కూడగట్టి కొత్త గ్రూపులను ఏర్పాటు చేయడంలో, విఒఎలు కీలక పాత్ర పోషిస్తున్నారన్నారు. గత వైసిపి ప్రభుత్వం 2019లో ఈ సర్క్యులర్ తెచ్చింది అన్నారు. దీనిపై ఎన్నికలకు ముందు ధర్నా చౌక్‌లో, పెద్ద ఎత్తున విఒఎ లు ఉద్యమం చేస్తున్న సమయంలో నేటి ప్రభుత్వంలో ఉన్న టిడిపి తరపున ఆ పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు వర్లా రామయ్య విఒఎల ధర్నాకు హాజరై, తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఈ సర్క్యులర్‌ను రద్దు చేస్తామని హామీ ఇచ్చారని పేర్కొన్నారు. టిడిపి ఇచ్చిన హామీ మేరకు వెంటనే సర్కులర్ ను రద్దు చేసి, ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. అలాగే ఐదు నెలల నుండి జీతాలు పెండింగ్లో ఉండటం వలన, ఆర్థికంగా విఓఎలు ఇబ్బంది పడుతున్నారన్నారు. సమస్యల పరిష్కారానికై 13న జరిగే రాష్ట్ర స్థాయి ధర్నాలో పెద్ద సంఖ్యలో విఒఎలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. నేతలిచ్చిన వినతిపత్రంపై స్పందించిన కలెక్టర్ విఒఎల న్యాయమైన సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారమయ్యేలా చూస్తానని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో విఒఎ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎస్.కె.చాంద్ బేగం, జిల్లా నాయకులు సుజాత, వీరులపాడు సిఐటియు మండల కార్యదర్శి ఎస్‌కె లాల్ అహ్మద్ గౌస్ తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికుల వేతనాలు వెంటనే ఇవ్వాలి

ప్రజాశక్తి - విజయవాడ : నగరపాలక సంస్థ పరిధిలో పని చేస్తున్న వేలాది మంది మునిసిపల్ ఆప్కాస్ (శానిటేషన్ ,మలేరియా, వాటర్, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, వెహికల్ డిపో, పార్కు, స్ట్రీట్ లైట్, టౌన్ ప్లానింగ్) కార్మికులందరికీ నవంబర్ నెల జీతం వెంటనే ఇవ్వాలని కోరుతూ మున్సిపల్ కార్పొరేషన్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ (సిఐటియు) నగర కమిటీ ఆధ్వర్యంలో నగర కమిషనర్ ధ్యాన్‌చంద్రకు వినతిపత్రం అందచేశారు. యూనియన్ నగర అధ్యక్షుడు ఎస్.జ్యోతి బాస్, నగర కోశాధికారి డి.స్టీఫెన్‌బాబు మాట్లాడుతూ మున్సిపల్ ఆప్కాస్ కార్మికులు నవంబర్ నెల జీతం రాక చాలా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. వెంటనే నవంబర్ నెల జీతం బకాయిలు మున్సిపల్ కార్మికులందరికీ ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై కమిషనర్ మాట్లాడుతూ తాను మునిసిపల్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీతో మాట్లాడానని, సోమ, మంగళవారాల్లోపు


కమిషనర్‌కు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

కార్మికుల జీతాలు మంజూరు అవుతాయని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నగర ఆర్గనైజింగ్ కార్యదర్శి టి.ప్రవీణ్, నగర ఉపాధ్యక్షురాలు టి.తిరుపతమ్మ, జాయింట్ సెక్రెటరీ వేల్పురి సాంబులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

అనధికార ప్లాట్లకు రెగ్యులైజేషన్ అవకాశం : కమిషనర్ రమణ బాబు

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ పుర పాలక సంఘ పరిధిలో ఉన్న అనధికార ప్లాట్లను రెగ్యులరైజేషన్ చేసుకోవడానికి ప్రభుత్వం ఇచ్చిన అనుమతులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నందిగామ మున్సిపల్ కమిషనర్ ఇవి రమణ బాబు పేర్కొన్నారు. సోమవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గవర్నమెంట్ 5న మెమో నెంబర్ వైడ్ 1426943/ఎం 2/2023 ది 05.12.2024 ఎల్ఆర్ఎస్ -2020/ కింద అనధికారిక ప్లాట్లను రెగ్యులరైజేషన్ చేసేందుకు అవకాశం ఇచ్చిందని తెలిపారు. పెండింగ్‌లో ఉన్న అప్లికేషన్లు ఎల్ఆర్ఎస్ (లే అవుట్



రేగ్యులైజేషన్ స్కీం) ద్వారా నందిగామ పురపాలక సంఘ ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. అనధికారక ప్లాట్లు రెగ్యులైజేషన్ చేసుకునేందుకు గవర్నమెంట్ ఆరు నెలల గడువు ఇచ్చిందని, నందిగామ పురపాలక ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనధికార ప్లాట్లను క్రమబద్ధీకరణ చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ రమణబాబు తెలిపారు. అన ధికారిక లేవట్లలో ఏవిధమైన కట్టడాలు నిబంధనలను అను సరించి అనుమతించబడవు అని తెలిపారు. కావున గవర్నమెంట్ ఇచ్చిన ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకొని అనధికారక ప్లాట్లు రెగ్యులరైజ్ (క్రమబద్ధీకరణ) చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.


మహాగర్జన పోస్టర్ ఆవిష్కరిస్తున్న దృశ్యం

15న మాలల మహాగర్జన

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ఈ నెల 15న గుంటూరు నల్లపాడులో మాలల మహా గర్జన సభను విజయవంతం చేయాలని అఖిల భారత మాలల సంఘాల జెజెసి చైర్మన్ ఉప్పులేటి దేవి ప్రసాద్ తెలిపారు. నగరంలోని ఓ హోటల్‌లో సోమవారం ఉదయం మహా సభలు పోస్టర్ ఆవిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ సభలకు పెద్ద ఎత్తున అన్ని రాష్ట్రాల నుండి వస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమం విజయవంతానికి మాలలు కృషి చేయాలని కోరారు. జడ.శ్రావణ్ కుమార్ - జై భీమ్ రావ్ భారత్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు మాట్లాడుతూ దేశంలో అన్ని రాష్ట్రాల్లో ఉన్న దళిత కులాలు సుమారు 40 కోట్లు మంది ఒకటైతే మతతత్వ బిజెపి కొట్టుకుపోతుందని అన్నారు. డిసెంబర్ 15న సభ మాలలది మాత్రమే కాదని, దళితులదని, జాతి మొత్తం ఏకమై సమస్యలను పరిష్కరించుకోవాలని అన్నారు.



వ్యక్తికి సాయం

ప్రజాశక్తి - నందిగామ : సోమవారం నందిగామ పరిసర ప్రాంతాల్లో తిరుగుతూ ప్లాస్టిక్ బాటిల్‌లు ఏరుకుంటూ తన జీవన శైలిలో తన గురించి తాను మరిచిపోయి తిరుగుతున్న వ్యక్తికి నందిగామ ఎస్ఐ అభిమన్యు ఆదరించి నూతన వస్త్రాలు అందజేశారు. ఎస్ఐ అభిమన్యు ఆ వ్యక్తిని దగ్గరకు తీసుకుని అతనికి స్నానం చేయించి స్వయంగా కొత్త బట్టలు చెప్పులు కొని వాటిని ధరింపజేశారు. ఎస్ఐ అభిమన్యును పలువురు అభినందించారు.

ఎస్ఐని కలిసిన వీరాస్వామి

ప్రజాశక్తి - నందిగామ : ఎస్ఐ అభిమన్యును ఎస్సి, ఎస్టి ఎంప్లాయీస్ అసోసియేషన్ జిల్లా ప్రెసిడెంట్ వీరాస్వామి మర్యాద పూర్వకంగా కలిశారు. పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఎస్ఐకి అభినందనలు తెలిపారు.

సైనిక సంక్షేమ నిధి విరాళాలు ప్రారంభం

ప్రజాశక్తి - నందిగామ : సైనిక సంక్షేమం కోసం తన వంతు సహాయంగా విరాళం ఇచ్చి సైనిక సంక్షేమ నిధిని ప్రభుత్వ విప్, నందిగామ శాసన సభ్యురాలు తంగిరాల సౌమ్య, సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సైనికుల సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సైనిక సంక్షేమ నాయకులు, మాజీ జెడ్పిటిసి వాసిరెడ్డి ప్రసాద్, సంక్షేమ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.


నిధికి విరాళం అందజేస్తున్న తంగిరాల సౌమ్య